TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

manchithanamjournalist.online

గురువారం, ఆగస్టు 06 2026 , సంపుటి : 03 సంచిక : 20 - పేజీలు - 8 వెల : 5 రూ/..




### హైడ్రా కమిషనర్ రంగనాథ్

# సంతకం ఫోర్జరీ



**హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీకి గురైంది. పలు ప్రైవేట్ ఇంటర్ కళాశాలలు అక్రమంగా ఫైర్ ఎన్వోసీలు పొందేందుకు ఆయన సంతకం ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించారు. పలువురు ఉన్నాతాధికారుల ఫోర్జరీ సంతకాలతోనే 8 ప్రైవేట్ కాలేజీలు ఇంటర్‌బోర్డుకు ఫైర్ ఎన్వోసీలు సమర్పించినట్లు వెల్లడైంది. ఆయా కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు అధికారులు మంగళవారం ఫిర్యాదు చేశారు. హైడ్రా అదనపు డైరెక్టర్‌ఫిర్యాదుతో లేక్ ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారు. మరో 60 కాలేజీల ఎన్వోసీలను కూడా పరిశీలి స్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫోర్జరీ ఎన్వోసీలు పొందిన కాలేజీలివే : హైదరా బాద్‌లో కీలక ప్రాం తాల్లోని పలు ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ఫైర్ ఎన్వోసీల కోసం ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించారు. మెహిదీ పట్నంలో ప్రియాంక ఇంటర్మీడియట్ కాలేజీ, విద్యానగర్‌లోని మదర్స్ గర్ల్స్, చాంద్రాయణగుట్టలోని శ్రీచంద్ర, చిక్కడపల్లి లోని న్యూ ఎరా, శివరాంపల్లిలోని షాహీన్, తెల్లాపూర్‌లోని వశిష్ట, బర్కత్‌పురాలోని హైందవి, ఎస్ఆర్‌నగర్‌లోని రెజోనెన్స్ కాలేజీలు ఉన్నతాధికారుల ఫోర్జరీ సంతకాలతోనే నకిలీ ఎన్వోసీలను ఇంటర్ బోర్డుకు పంపించినట్లు అధికారులు గుర్తించారు.జీహెచ్ఎంసీ కమిషనర్ సంతకమూ ఫోర్జరీ : అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రాల కోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు కీలక అధికారుల సంతకాలను కాలేజీ యాజమాన్యాలు ఫోర్జరీకి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. గతంలో అగ్నిమాపక శాఖలో పనిచేసి బదిలీ అయిన ఉన్నతాధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ సంతకాలు ఫోర్జరీ జరిగినట్టు గుర్తించారు. అయితే ఈ వ్యవహారంలో సూత్రదారులెవరు? పాత్రదారులెవరు? అనే కోణంలో పోలీసులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.ఓ కాలేజీ ఎన్వోసీపై అనుమానంతో : ప్రతి విద్యాసంవత్సరంలో ఆయా కళాశాలలు తప్పనిసరిగా హైడ్రాకు ఎన్ఓసీలను సమర్పించాల్సి ఉంటుంది.

### 'భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు పాక్

# దుష్ప్రచారం'



**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టు 5వ తేదీని దోపిడీ దినోత్సవంగా పాటించేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది ముమ్మాటికి భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు పాక్ చేస్తున్న దుష్ప్రచారమేనని విదేశాంగ శాఖ పేర్కొంది. ఇలాంటి ప్రయత్నాలతో అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని పాక్? యత్నిస్తోందని మండిపడింది. అయితే, భారత్‌పై ఆరోపణలు చేయడం కంటే ముందుగా పీఓకేలో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపాలని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్ సూచించారు. అలాగే పాక్? భూభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై శాశ్వత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా, అక్రమణలో ఉన్న భారత భూభాగాలన్నింటినీ తక్షణమే ఖాళీ చేయాలని వ్యాఖ్యానించారు.

### ఇకపై అత్యవసర సేవలకు '100' కాదు -

# '112' నొక్కాలి



**హైదరాబాద్, ఆగస్టు 5 :** తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, ౧+×జజజ నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్డ్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు.టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం..యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

### ఆర్టికల్ 370 రద్దు తర్వాత- జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రజల జీవితాల్లో చాలా మార్పులు వచ్చాయి



**న్యూ ఢిల్లీ :** 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత నుంచి జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల జీవితాల్లో విస్తృతమైన మార్పులు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం అన్నారు. ఇరు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణతోపాటు విద్య, వైద్యం, వ్యాపార, క్రీడా రంగాల్లో అవకాశాలు ఎంతో మెరుగయ్యాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్? ప్రాంతాల అభివృద్ధికి, అక్కడ ఉన్న ప్రతి పౌరుడికి పెద్ద కలలు కనే, వాటిని సాధించే, వికసిత్ భారత్? నిర్మాణంతో తమ వంతు సహకారం అందించే అవకాశం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారంటూ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు."ఏడేళ్ల క్రితం ఇదే రోజున, ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 చరిత్రగా మారిపోయాయి. ఇది జమ్మూకశ్మీర్?, లద్దాఖ్ ప్రస్థానంలో ఒక నిర్ణయాత్మకమైన కొత్త అధ్యాయాన్ని లిఖించింది. అప్పటి నుంచి జమ్మూకశ్మీర్?, లద్ధాఖ్ ప్రజల జీవితాల్లో విస్తృతమైన మార్పులు వచ్చాయి. మౌలిక సదుపాయాలు విస్తరించాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యాపార, క్రీడలు వంటి రంగాల్లో అవకాశాలు పెరిగాయి.

### తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సమస్యను

# పరిష్కరించండి

- దిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర అటవీ పర్యావరణ శాఖల మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కలిసిన సీఎం



**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు సాగునీటి ప్రాజెక్టులు, రహదారులకు శాఖా పరమైన అనుమతులు పర్యావరణ అనుమతులు ఇతర అంశా లపై చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో కేంద్ర మంత్రు లను కలుస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.ముంపు ఎక్కువగా ఉండదు : 148 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి గతంలోనే మహారాష్ట్ర అంగీకరించిన సీఎం కేంద్రమంత్రికి విషయాన్ని గుర్తుచేశారు. 150 మీటర్ల ఎత్తుతో డ్యాం నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని ఒకవేళ 150 మీటర్లకు ఎత్తు పెంచినా ముంపు ప్రాంతం కేవలం 1000 హెక్టార్ల లోపే ఉంటుందని సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా ప్రాణహిత నది నీటిని గ్రావిటీతో సాగు, తాగుకు అందించే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.పర్యావరణ అనుమతులు ఇవ్వండి : అంతకు ముందు గౌరవెల్లి, సీతారామ ఎత్తిపోతలు, డిండి, పాలమూరు-రంగారెడ్డి తదితర ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులపై కేంద్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి భూపేందర్ యాదవ్?ను కలిసి చర్చించారు. త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. ఈ చర్చల్లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు, సెక్రటరీ శ్రీధర్ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఏఐసీసీ అగ్రనేతల వద్దకు : అనంతరం సీఎం రేవంత్ ఏఐసీసీ అగ్రనేతలను కలిసే అవకాశాలున్నట్లు తెలిసింది. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

### దేశాభివృద్ధిలో

# యువతదే కీలక పాత్ర



**అమరావతి:** విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, దేశ నిర్మాణానికి దోహదపడాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పేర్కొ న్నారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేష్‌తో పాటు వెంకయ్య నాయుడు కూడా పాల్గొన్నారు. పట్టభద్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు 'విదేశాల్లో చదువుకున్నా మనదేశానికి వచ్చి సేవ చేయండి. చదువు సంస్కారం నేర్పాలి. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయంలోపు మీ పనులు పూర్తి చేసుకొండి. తల్లిదండ్రులతో కలిసి సమయం గడపండి. కుటుంబ వ్యవస్థకు మూలం భారత్. ప్రపంచంలో భారత్ శక్తివంతమైన దేశం. భారత్ విశ్వ గురువు. గతంలో ప్రపంచంలోని పలు దేశాల విద్యార్థులు మన దేశంలోని నలందా, తక్షశిల లాంటి యూనివర్సిటీల్లో చదువుకున్నారు' అని వెంకయ్య పేర్కొన్నారు 'నేను స్కూల్ నుంచే విద్యార్థి నాయకుడిగా పని చేశా. ఎమర్జెన్సీ టైమ్‌లో 17 నెలలు పాటు జైల్లో ఉన్నా. 1983 లో ఎమ్మెల్యేగా గెలిచా. రాజకీయాల్లో ఉండగా నా జేబు నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో 30 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉన్నా. నేను ఒకప్పుడు వాజపేయి పేరు గోడ మీద రాశాను. అదే వాజపేయితో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఒకే వేదికపై కూర్చున్నా' వెంకయ్య గుర్తు చేసుకున్నారు

### 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ

# అన్యాయం జరగనివ్వం



**హైదరాబాద్, ఆగస్టు 5:** తెలంగాణ రాష్ట్రంలో 22ఏ భూముల పేరిట ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదని, కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్పష్టం చేశారు. 22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు22ఏ నిషేధిత భూముల అంశంపై సమీక్ష : రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూములపై తరచూ వస్తున్న విమర్శలు, ఆరోపణలు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులతోపాటు ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో సర్కారు పనిచేస్తోందని తెలిపారు.

### నీటి విషయంలో అన్యాయం జరిగితే

# తెలంగాణ ఊరుకోదు



**హైదరాబాద్, ఆగస్టు 5:** ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయో జనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

గురువారం,
ఆగస్టు 06 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక


# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మంచితనం జర్నలిస్ట్ యాచారం , ఆగస్టు 5 (న్యూస్):** ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మల్కిజ్గూడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దేరంగుల శంకర్ హాజరై మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా, దృఢంగా ఎదుగుతాడని అన్నారు. అలాగే ప్రసవానంతరం తల్లులు పౌష్టికాహారం తీసుకుంటూ శిశువులకు తల్లిపాలు అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రతి తల్లి పరిశుభ్రతను పాటిస్తూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుని పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఉప సర్పంచ్ రెడ్డిమోని శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు విక్రమ్, కొండల్, శ్రీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ ప్రమీల, గ్రామ పెద్దలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్ల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ గారికి వినతి**



**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
జనగణన విధులు నిర్వహించిన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ శామీర్ పేట్ మండల శాఖ అధ్యక్షుడు పి తిరుమలేష్ కోరారు. ఈ మేరకు అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వేసవిలో జనగణన విధులు నిర్వహించిన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అలియాబాద్ మునిసిపల్ కమిషనర్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వారితో చర్చించి కలెక్టరేట్ నుండి చార్జ్ ఆఫీసర్ అకౌంట్లో నిధులు జమ కాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా గౌరవ వేతనం అందించాలని ఇప్పటికి చాలా ఆలస్యమైనదన్నారు. దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించి ఒకటి రెండు రోజులలో ఖాతాలో నిధులు జమచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు, నెహ్రూ, దేవేందర్, నాగపూర్ణిమ పాల్గొన్నారు.

# సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి కృషి : సీఐ గోపగాని గురువయ్య గౌడ్

**- సైబర్ నేరాలపై అవగాహన**





**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
జినోమ్ వ్యాలీ పోలీసులు ప్రజలలో సైబర్ నేరాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సురక్షిత డిజిటల్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నామని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ అన్నారు. జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని దక్ష జూనియర్ కాలేజీ సైబర్ జాగ్రూక్త కార్యక్రమంలో భాగంగా బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి, ఆన్లైన్ మోసాలను ఎలా గుర్తించాలి, సోషల్ మీడియాను సురక్షితంగా ఎలా వినియోగించాలి, బ్యాంకింగ్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటీపీ , సీవీవీ, ఎటిఎం పిన్, పాస్వర్డ్ వంటి గోప్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని వివరించారు. అదేవిధంగా తెలియని లింకులు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి పథకాలు, లోన్ యాప్‌లు, క్యూఆర్ కోడ్ మోసాలు, స్క్రీన్ షేరింగ్ యాప్‌ల ప్రమాదాలు, సోషల్ మీడియా ప్రైవసీ, ఫేక్ న్యూస్, సైబర్ బుల్లీయింగ్, వా×వీ వాఝుజూ మోసాలు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని, అలాగే www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడం, చట్టాలను గౌరవిస్తూ బాధ్య తాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్ర ంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నిరుద్యోగ యువతకు శుభవార్త.. పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ




**MRR ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా శిబిరం**
**-- ఈ నెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 5 (న్యూస్):** రాబోయే పోలీస్ ఉద్యోగాల నియామకాలను దృష్టిలో ఉంచుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఎంఆర్ఆర్ ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి శుభవార్త తెలిపింది. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల సాధనలో యువతకు తోడ్పాటునందించేందుకు పూర్తిగా ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మల్ రెడ్డి యువశక్తి సారథి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ నియామక పరీక్షలకు అవసరమైన రాత పరీక్ష కోసం పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిపుణులైన అధ్యాపకులతో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే శారీరక దారుఢ్య పరీక్షలకు అవసరమైన శిక్షణను కూడా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ పొందే అభ్యర్థులకు భోజన సౌకర్యం కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ శిక్షణా శిబిరానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన ఇబ్రహీంపట్నం--మంచాల రోడ్డులోని బైపాస్ వద్ద ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తుల స్వీకరణను ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం, మరుసటి రోజు నుంచి ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం నిర్వహించే ఎంపిక పరీక్ష ద్వారా అర్హులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందిస్తామని వెల్లడించారు. వేలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ముందడుగు వేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన అర్హులైన నిరుద్యోగ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీస్ ఉద్యోగాల సాధనకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

దరఖాస్తుతో పాటు సమర్పించాల్సిన పత్రాలు:
- పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో
- ఆధార్ కార్డు
- ఎస్ఎస్‌సీ, ఇంటర్, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు

# హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఉషోదయ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (న్యూస్):**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్‌ను జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో ఎదురవుతున్న సమస్యలను శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు, అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని కోరారు. ఈ సంద్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉషోదయ కాలనీ సంక్షేమ సంఘం (వెల్ఫేర్ అసోసియేషన్) సభ్యులు కూడా ఆయనను కలిసి కాలనీలోని పలు సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పలువురు స్థానికులు తమ కుటుంబ శు భకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమ ంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని విస్తృతంగా

## చేపట్టాలి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**గాంధారి:** గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు, సీతాయిపల్లి గ్రామపంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్న పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని అన్ని గ్రామపంచాయతీల్లో విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా పోతంగల్ కుర్దు గ్రామపంచా యతీలో పథకం కింద నిర్మించిన ఫామ్ పాండ్, కొబ్బరి బండ్ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫామ్ పాండ్‌ను వినియోగిస్తున్న రైతుతో మాట్లాడి పథకం వల్ల కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఫామ్ పాండ్‌లో చేపల పెంపకం ద్వారా ప్రతి సంవత్సరం రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అదనపు ఆదాయం లభిస్తుందని రైతు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే ఫామ్ పాండ్‌లో నిల్వ చేసిన నీటిని సాగునీటిగా వినియోగించడం వల్ల యూరియా వినియోగం గణనీయంగా తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా మెరుగుపడిందని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, రైతు ల ఆదాయ వృద్ధి లక్ష్యంగా పథకం కింద అర్హులైన రైతులను గుర్తించాలని అన్నారు. గాంధారి మండలంలోని అన్ని గ్రామపంచా యతీల్లో పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ల నిర్మా ణాన్ని చేపట్టాలని సూచించారు. పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సీతాయిపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న భూభారతి రీ-సర్వే పనులను పరిశీలించారు. ప్రస్తుతం బౌండరీ ఫిక్సింగ్ పనులు కొనసాగుతుండగా, ఇప్పటివరకు 11.5 కిలోమీటర్ల బౌండరీ ఫిక్సింగ్ పూర్తయిందని అధికారులు వివరించారు. ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించి మహిళలు కుడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లను పరిశీలించారు. యూనిఫామ్‌ల నాణ్యత, కుట్టు పనితీరును పరిశీలించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్‌తో ఆర్డీవో మస్తా ప్రభాకర్, సర్పంచ్ సంతోష్, అంజాద్, తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్, ఏడీ సర్వేయర్ శ్రీనివాస్, ఏపీఎం లక్ష్మీ ప్రసన్న, ఏపీవో మధు, ఉన్నారు.

# గోలేటి డిస్పెన్సరీలో మహిళా వైద్యురాలి నియామకం



**రెబ్బెన:** బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి డిస్పెన్సరీలో మహిళా డాక్టర్ లేరు. దీంతో సింగరేణి కార్మిక కుటుంబాల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గతనెల జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సింగరేణి యాజమాన్యం గోలేటి డిస్పెన్సరీకి మహిళా వైద్యురాలి ని నియమించిందిప్రస్తుతం మహిళా డాక్టర్ వారానికి ఒక రోజు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించనున్నారు. కానీ కార్మికుల కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పర్మనెంట్ గా డాక్టర్ ను కొనసాగించాలని కోరారు. కార్మికుల కుటుంబాల సమస్యపై స్పందించి మహిళా డాక్టర్‌ను నియమించేందుకు కృషి చేసిన బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రమేశ్, డిప్యూటీ సీఎంవో డాక్టర్ పాండురంగాచారిలకు ఏఐటీయూసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మహిళా డాక్టర్‌ను ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షులు భయ్యా మొగిలి, జీఎం కమిటీ సభ్యులు మారం శ్రీనివాస్, డాక్టర్ స్టాలిన్ బాబు పాల్గొన్నారు.

# ఇక ఎమర్జెన్సీ సేవల కోసం

## డయల్ 100 స్థానంలో డయల్ 112




**హైదరాబాద్ :** తెలంగాణలో 'డయల్ 100' స్థానంలో ఇక కొత్త ఎమర్జెన్సీ నంబర్ వచ్చింది. ఇకపై అన్ని ఎమర్జెన్సీ సేవలకు ఒకే నంబర్ '112' అందుబాటులో ఉండనుంది. పోలీస్, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు గాను 'డయల్ 112' ఎమర్జెన్సీ నంబర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ దీలో రెండు ఫ్లోర్లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013 లో కొంపల్లిలో వారి సాయంతో ప్రారంభించామన్నారు. వివిధ అత్యవసరాలకు ఒకే నెంబర్ ఉండాలని గతంలో కేంద్రం సూచించిందని.. తెలంగాణ ఏర్పడిన తరువాత టెక్నికల్ డెవలప్ మెంట్ చేస్తూ వచ్చామని పేర్కొన్నారు. ఇటీవల వచ్చాక అనేక పనులు సలువుగా మారాయి. న్యాయ సాయం, వైద్య సాయం, సైబర్ సాయం.. అనేక సమస్య పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గం చూపిస్తుందని తెలిపారు. డయల్ 112 వచ్చినపుడు పోలీసులు ఆ కాల్ను ఎట్టి పరిస్థితుల్లోను తిరస్కరించడానికి వీల్లేదు..డయల్ 112 కాల్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ అల్స్ వాడుతున్నాము. డ్రోన్ బెస్ట్ టెక్నీకల్ సిస్టాన్ని త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగించబోతున్నారన్నారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఫామ్ చేయబోతున్నాము. బేసిక్ పోలిసింగ్ లాగా టెక్నాలజీ పోలిసింగ్‌ను తీసుకువస్తున్నాము.

డయల్ 112 అనేది 3.0 వెర్షన్ గా ఉంటుంది. యువ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ స్పష్టం చేశారు.

# నంబర్ ప్లేట్ లేకుండా తెలంగాణ టైగర్

## రేవంత్ రెడ్డి పేరుతో కారు హల్ చల్




ఓ కారు హైదరాబాద్ రోడ్లపై చక్కర్లు కొడుతుంది. అది కూడా నంబర్ ప్లేట్ లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆ కారు ఎవరిది వాళ్లకు రూల్స్ వర్తించవా..అని ఈ దృశ్యం చూసిన వాళ్లంతా ప్రశ్ని స్తున్నారు. ఇంతకీ ఇలా దర్జాగా కారు నంబర్ ప్లేట్ లేకుండా 'తెలంగాణ టైగర్ రేవంత్ రెడ్డి' పేరుతో హైదరాబాద్ రోడ్ల మీద హల్‌చల్ చేస్తుండటం చర్చనీయాంశంగా మారిందిదిల్‌సుఖ్‌నగర్‌లో నంబర్ ప్లేట్ స్థానంలో రేవంత్ రెడ్డి టైగర్ పేరు వేసుకొని ఓవర్ స్పీడ్‌గా వెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కారును రిపోర్టర్లు కెమెరాలతో క్లిక్ మనిపించారు. కారు బ్యాక్ గ్లాస్‌పై రేవంత్ రెడ్డి ఫొటో.. కింద తెలంగాణ టైగర్ ఉండగా.. నంబర్ ప్లేట్‌పై రేవంత్ రెడ్డి అని రాసి ఉండటం చూడొచ్చు.నంబర్ ప్లేట్ లేకుండా కారు తిరుగుతుంటే ట్రాఫిక్ పోలీసులు ఎలా అనుమతిస్తున్నారు సామాన్యులకు ఒక న్యాయం, పెద్దోళ్లకు ఒక న్యాయమా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ కారులో తిరుగుతున్న వ్యక్తి ఎవరనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ఏపీ కోసం మన వాటా వదులుకునేందుకు

## రేవంత్ రెడ్డి ఒప్పుకున్నాడా లేదా హరీశ్ రావు




**హైదరాబాద్ :** ముగ్గురు ముఖ్యమంత్రులు కర్ణాటకలో కలి సిన తర్వాత సమ్మక్క, సారక్క ప్రాజెక్టును ఏపీ కోసం వదులుకునేందుకు మన రాష్ట్ర ప్రభు త్వం ఒప్పుకున్నదని వార్తలు బయటకు వస్తు_న్నాయి. దీనికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మీ ముగ్గురు ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, డీకే శివ కుమార్ సమావేశంలో సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు 47 టీఎంసీల మన రాష్ట్ర వాటాను ఆంధ్ర ప్రదేశ్ కోసం వదులు కోవడానికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా డాచెప్పా లన్నారు. మీరు కర్ణాటక సమావేశం తర్వాత, తుంగభద్ర గేట్ల ఓపెనింగ్ తర్వాత 47 టీఎంసీలు వదులుకుంటున్నరని వార్తలు వచ్చినయి. ప్రభుత్వం స్పందన లేదన్నా రు.ఇప్పుడు అజెండాలో సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు 47 టీఎంసీల నీళు ఇచ్చేదే లేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంటుంది. దీని మీద మీ స్టాండ్ ఏంటి. ఈ 47 టీఎంసీలను వదులుకున్న రా..వదులుకోలేదా అని హరీశ్ రావు అడిగారు. ఈ 47 టీఎంసీలకు మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడే అన్నీ అనుమతులు తెచ్చాం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్లా వదు లుతుందిఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గానికి కూడా ఈ నీళ్లు పోతా యి.. తెలంగాణ ప్రభుత్వం స్టాండ్ ఏంటి.. ఎట్లా వదులుకుంటరు మీరు. అని హరీశ్ రావు ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రజల నోటికాడి బుక్కను లాక్కోవా లని చూస్తున్నాడని మండిపడ్డారు. అజెండాలో తెలంగాణకు ఇచ్చిన అనుమ తులను రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభు త్వం ప్రతిపాదించింది. తెలంగాణ ప్రాజెక్టు లను ఆపాలని కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం లేఖ రాసిందన్నారు. తెలంగాణను పోరా టాలతో తెచ్చుకున్నాం.. నీళ్ల కోసం కొట్లాడాం.. అదే నీళ్లలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదు

# పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

## జూరాలకు పోటెత్తుతున్న వరద



**నారాయణపేట :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి భారీ వర్షాలకారణంగా కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా కృష్ణ నదిపై నిర్మించిన గుర్జాపూర్, యాదగిరి జిల్లా గూడూరు భీమా నదిపై ఉన్న గుగ్గల్ బ్యారేజీ కి వరద నీరు పోటెత్తడంతో ఈ బ్యారేజీ 40 గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద జలాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా జూరాల ప్రాజెక్టు కు చేరుతుండటంతో నది పరివాహక ప్రాంతం జలకళను సంతరించుకుంది. నది పూర్తిగా నీటితో నిండిపోవడంతో తెలంగాణ-కర్ణాటక సరిహద్దులోని కృష్ణ బ్రిడ్జి కింద ప్రవహిస్తున్న వరద ప్రవాహం ఆహ్లాదకర దృశ్యాన్ని తలపిస్తోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులతో పాటు ప్రయాణికులు కూడా బ్రిడ్జి వదకు చేరుకుని ఫొటోలు, వీడియోలు తీసుకుంటున్నారు. కృష్ణానదిలో ప్రవాహం రోజు రోజుకు వరద ప్రవాహం పెరుగుతుం దడంతో జూరాల ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, వరద ఉధృతి కారణంగా నదిలో స్నానాలు చేయకుండా, చేపల వేటకు వెళ్లకుండా ప్రజ లు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్ తిప్పలు



**పాపన్నపేట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎఫ్ఆర్ఎస్ ఉపాధ్యాయులకు చుక్కలు చూపెడుతుంది. ఒక్కోసారి బడికి వెళ్లగానే, బడి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఫొటో దిగడానికి ఎంత ప్రయత్నించినా ఫొటో రాక ఉపాధ్యాయులు పడరాని పాట్లు పడుతున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటల15 నిమిషాలకు పాఠశాల వదలగానే ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ దిగడానికి ఎంత ప్రయత్నించినా సక్సెస్ కాలేదు.కొంతమంది టీచర్లు ఫొటో దిగడానికి ప్రయత్నించగా వెంటనే యాప్ కట్ కాగా, మరికొందరికి టూ మెనీ లాగిన్స్, మరికొందరికి సర్వర్ ఎర్రర్ అంటూ రాసాగింది. దీంతో ఉపాధ్యాయులు చాలాసేపు ఎఫ్ఆర్ఎస్ దిగడానికి ప్రయత్నించి విఫలమవడంతో కొంతమంది టీచర్లు ఫొటో దిగకుండానే ఇంటికి వెళ్లారు. పాపన్నపేట పాఠశాలలో 25 మంది వరకు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

ఈ పాఠశాలలోనే ఇలా జరిగితే మండల వ్యాప్తంగా ఇంకెన్ని పాఠశాలల్లో ఇలా ఎఫ్ఆర్ఎస్‌తో ఇబ్బందులు పడ్డారో. ఇలా జరగకుండా ప్రభుత్వం తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం

# మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి:** అగ్రిగోల్డ్ డిపాజిటర్ల సమస్య పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ అంశంపై ఇప్పటివరకు మూడు సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. అగ్రిగోల్డ్ డిపాజిటర్లు నిజమైన బాధితులని మంత్రి పేర్కొన్నారు. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ఆస్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 20 వేల ఎకరాల భూమి ఉందని, అందులో 6 వేల ఎకరాలకు పైగా భూమిని వేలం వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరగా ఆక్షన్ ప్రక్రియ ప్రారంభించాలని సీఐడీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. గత సమావేశంలో అగ్రిగోల్డ్‌కు సంబంధించిన చర ఆస్తుల విషయంలో పోలీసు శాఖకు అవసరమైన ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

**రూ.6 వేల కోట్ల డిపాజిట్లు**

అగ్రిగోల్డ్‌లో సుమారు 5 లక్షల మంది ఏజెంట్లు పనిచేశారని, ప్రజల నుంచి దాదాపు రూ.6 వేల కోట్ల డిపాజిట్లు సేకరించారని మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు రూ.3 వేల కోట్లు సేకరించినట్లు చెప్పారు. మొత్తం 18 లక్షల 57 వేల 290 మంది పేర్లతో ప్లాట్లు ఇస్తామని చెప్పి డిపాజిట్లు తీసుకున్నట్లు వివరించారు. ఈ వ్యవహారంపై లోతైన పరిశీలన జరిపి సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**త్వరలో ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు**

అగ్రిగోల్డ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అలాగే తొమ్మిది రాష్ట్రాల నుంచి ఏజెంట్లు వచ్చి డిపాజిట్లు సేకరించారని, ఆయా రాష్ట్రాల్లో బాండ్ల స్వీకరణ కోసం పోలీసు శాఖతో కలిసి ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**స్పెషల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు**

ఆగస్టు 11న సీఎస్‌తో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15లోపు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆస్తుల వేలానికి సంబంధించిన విధివిధానాలను కూడా త్వరలో ఖరారు చేస్తామని, దశలవారీగా అన్ని నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# దేశాభివృద్ధిలో యువతదే

## కీలక పాత్ర వెంకయ్యనాయుడు



**అమరావతి:** విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, దేశ నిర్మాణానికి దోహదపడాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. అమరావతిలోని అమృత యూనివ ర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేష్‌తో పాటు వెంకయ్య నాయుడు కూడా పాల్గొన్నారు. పట్టభద్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు 'క్రీడల్లో ప్రపంచస్థాయి సంస్థ ను విశాఖలో నిర్మించడమే లక్ష్యం: 'విదేశాల్లో చదువుకున్నా మనదేశానికి వచ్చి సేవ చేయ ండి. చదువు సంస్కారం నేర్పాలి. సూర్యో దయం నుంచి సూర్యాస్తమయంలోపు మీ పనులు పూర్తి చేసుకొండి. తల్లిదండ్రులతో కలిసి సమయం గడపండి. కుటుంబ వ్యవ స్థకు మూలం భారత్. ప్రపంచంలో భారత్ శక్తి వంతమైన దేశం. భారత్ విశ్వ గురువు. గతంలో ప్రపంచంలోని పలు దేశాల విద్యా ర్థులు మన దేశంలోని నలందా, తక్షశిల లాం టి యూనివర్సిటీల్లో చదువుకున్నారు' అని వెంకయ్య పేర్కొన్నారు'నేను స్కూల్ నుంచే విద్యార్థి నాయకుడిగా పని చేశా. ఎమర్జెన్సీ టైమ్‌లో 17 నెలలు పాటు జైల్లో ఉన్నా. 198 3లో ఎమ్మెల్యేగా గెలిచా. రాజకీయాల్లో ఉండ గా నా జేబు నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో 30 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉన్నా. నేను ఒకప్పుడు వాజపేయి పేరు గోడ మీద రాశాను. అదే వాజపేయితో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఒకే వేదికపై కూర్చున్నా' అని వెంకయ్య గుర్తు చేసుకున్నారు అంతకు ముందు మంత్రి నారాలోకేష్ కూడా మాట్లాడారు. భవిష్యత్ అవకాశాలను అందుపుచ్చుకునేలా విద్యారంగంలో సమూల మార్పులు రావాలని లోకేష్ ఆకాంక్షించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతమైన ఎకో సిస్టమ్ నిర్మాణం జరుగుతోందన్నారు. వైఫల్యాలను చూసి భయపడొద్దని, ఆత్మవి శ్వాసంతో యువత ముందుకు సాగాలని సూచించారు. మాత్రమే ఎంచుకోవాలని అన్నారు.

# జగన్ కేసుల్లో 13 ఏళ్ల జాప్యం

## రాజ్యసభలో ప్రస్తావించిన టీడీపీ ఎంపీ విజయ్



**ఢిల్లీ:** పార్లమెంట్, రాజ్యసభలో ప్రతిపాదించిన 'సుప్రీంకోర్టు న్యాయమూర్తుల (సవరణ) బిల్లు – 2026'కు తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీ చింతకాయల విజయ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కు పెంచడం సకాలంలో తీసుకున్న అభినందనీయమైన నిర్ణయమని పేర్కొన్నారు. సత్వర న్యాయం అందించే దిశగా ఈ-కోర్టులు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, అమరావతిలో జ్యుడీషియల్ మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌ను ఎంపీ విజయ్ సభలో ప్రముఖంగా ప్రశంసించారు.

**జగన్ కేసుల విచారణ ముందుకు సాగలేదు**

చట్టం ముందు సామాన్యులైనా, అత్యంత బలవంతులైనా సమానులేనని, న్యాయం ఆలస్యం అవడమంటే న్యాయం నిరాకరించినట్లేనని ఎంపీ విజయ్ స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులను ఆయన రాజ్యసభ సాక్షిగా ప్రస్తావించారు. జగన్‌పై 2013లో నమోదైన సీబీఐ, ఈడీ కేసులు 13 ఏళ్లు గడుస్తున్నా విచారణ ముందుకు సాగలేదని ప్రశ్నించారు. డిశ్చార్జ్ పిటిషన్లు, న్యాయమూర్తుల బదిలీల సాకుతో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సకాలంలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సుదీర్ఘ జాప్యాల వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందని ఎంపీ విజయ్ కుండ బద్దలు కొట్టారు.

**పారదర్శకంగా న్యాయం అందాలి..**

భారత జనాభా 150 కోట్లకు చేరుకున్న ప్రస్తుత తరుణంలో, సామాన్యులకు సైతం వేగంగా, పారదర్శకంగా న్యాయం అందాలన్నదే తమ ఆకాంక్ష అని ఎంపీ విజయ్ తెలిపారు. ఈ వ్యవస్థపై ప్రజలకు పూర్తి భరోసా కలగాలంటే కేవలం అత్యున్నత న్యాయస్థానంతో పాటు హైకోర్టులు, కిందిస్థాయి కోర్టులు, ముఖ్యంగా ప్రత్యేక సీబీఐ కోర్టులను సైతం ఏకకాలంలో బలోపేతం చేసి తీర్పులు వేగవంతం చేయాలని ఎంపీ చింతకాయల విజయ్ డిమాండ్ చేశారు.

# ఏపీ ఎన్ఆర్టీ కోఆర్డినేటర్ల నియామకం



**అమరావతి:** ఏపీ ఎన్ఆర్టీ కోఆర్డినేటర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండో విడత జాబితాలో నియమించింది. రెండో విడతలో 292 మందిని కోఆర్డినేటర్లుగా నియమించింది. ప్రవాసాంధ్రుల అభ్యున్నతికి సంక్షేమం కోసం ఈ నియామకాలు చేపట్టినట్లు ఏపీ ఎన్ఆర్టీ ప్రకటించింది. భారత ఎంబసీలు, స్థానిక ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛంద సేవలు అందించేందుకు కోఆర్డినేటర్లు సహకరిస్తారని తెలిపింది. కొత్తగా కోఆర్డినేటర్లుగా నియమితులైన వారికి ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ప్రెసిడెంట్ వేమూరి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌కు విదేశీ పెట్టుబడుల ప్రవాహం




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌కు విదేశీ పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. లోక్‌సభలో లెక్కలతో సహా కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. లోక్‌సభలో వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నపై కేంద్రం వివరించింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కంటే కూటమి ప్రభుత్వ పాలనలో భారీగా విదేశీ పెట్టుబడులు పెరిగాయని కేంద్రం తేల్చిచెప్పింది. 2023 - 24 ఆర్థిక సంవత్సర ంలో రూ.760 కోట్లుగా (92.13 మిలియన్ డాలర్లు) ఎఫ్‌డీఐలు ఉన్నాయని వెల్లడించింది. 2024-25 నాటికి 233.14 మిలియన్ డాలర్లకు విదేశీ ఈక్విటీ పెట్టుబడులు పెరిగాయని పేర్కొంది. 2025 - 26 నాటికి ఏకంగా రూ.5,000 కోట్లకు పైగా (608.59 మిలియన్ డాలర్లు) ఎఫ్‌డీఐలు ఎగబాకినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వైసీపీ హయాంలో పారిశ్రామిక విధానాల్లో అనిశ్చితి వల్ల పెట్టుబడుల ప్రవాహం వెనకబడిందని చెప్పింది. 2025 - 26లో లోహ పరిశ్రమల రంగంలో అత్యధికంగా 250.67 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చినట్లు స్పష్టం చేసింది. ఆహార శుద్ధి రంగంలో 107.30 మిలియన్ డాలర్లు, సిమెంట్ ఉత్పత్తుల రంగంలో 99.90 మిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయని పేర్కొంది. సర్వీసెస్, ఆర్అండ్‌డీ పరిధిలోనూ 2025-26లో 59.96 మిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదైనట్లు వెల్లడించింది.కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన అనుకూల పారిశ్రామిక విధానాలు, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పెట్టుబడులు ఊపందుకున్నాయని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. వైసీపీ పాలన కంటే కూటమి హయాంలో ఎఫ్‌డీఐల రీసౌండింగ్ గ్రోత్... 92 మిలియన్ డాలర్ల నుంచి ఏకంగా 608 మిలియన్ డాలర్లకు విదేశీ పెట్టుబడులు చేరాయని వివరించింది.

సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, వేగవంతమైన అనుమతులతో ఏపీ వైపు విదేశీ దిగ్గజ సంస్థలు క్యూ కడుతున్నాయని పేర్కొంది.

లోహ, ఆహార శుద్ధి, సిమెంట్ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చాయని కేంద్రం ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ప్రపంచ డిజిటల్ ఎకానమీలో ఏపీ యువత

## భాగస్వామ్యం కావాలి లోకేశ్ పిలుపు




విశాఖపట్నం, ఆగస్టు 5: ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపుచ్చారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీ ఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటును అందిస్తోందన్నారు.సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఏపీ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా..**

ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలను అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ప్లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.

### దేశంలో ఎక్కడా బీసీల కోసం

### ప్రత్యేక చట్టం లేదు మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** బీసీల కోసం ప్రత్యేక చట్టమంటూ దేశంలో ఎక్కడా లేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీసీ రక్షణ చట్టంలోని వివరాలను మీడియాకు మంత్రి వెల్లడించారు. బీసీల కోసం కొత్తగా తెచ్చే చట్టంపై రెండేళ్ల నుంచి తీవ్ర కసరత్తు చేశామని తెలిపారు. 2019-24 కాలంలో బలహీనవర్గాలపై కక్షకట్టి దమనకాండ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీనవర్గాల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో పెట్టామని అన్నారు. సమస్యల పరిష్కారానికి సబ్‌కమిటీ కూడా నియమించామన్నారు. సమాజంలో బలహీనవర్గాలకు ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది అన్న ఎన్టీఆర్ అని.. ఆ రిజర్వేషన్లను 27 శాతానికి పెంచింది చంద్రబాబు నాయుడు అని మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో బలహీనవర్గాలు 70 శాతం మంది ఉన్నారని తెలిపారు. శాసనసభ్యుల అభిప్రాయాలే కాకుండా అందరి ఆమోదం కావాలన్నారు. శాసనసభలో డ్రాఫ్ట్ బిల్లును ఆమోదించే ముందు కేంద్ర జాతీయ బీసీ కమిషన్ సలహాలు కూడా తీసుకుంటున్నామని చెప్పారు. ఈ చట్టాన్ని అన్ని విధాల అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తామన్నారు. జిల్లాల వారీగా బలహీనవర్గాల సంఘాలతో మాట్లాడాలని సబ్ కమిటీకి చెప్పామని తెలిపారు. కొత్త చట్టాన్ని ప్రజలకు వివరించి సలహాలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. టీడీపీ వెన్నంటే ఉంది బలహీనవర్గాలే అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రౌడీయిజాన్ని ప్రదర్శించడం వైసీపీ రాజకీయ

## సంస్కృతిగా మారింది మంత్రి సుభాశ్




**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలో గొడ్డలి పార్టీ శ్రేణులు బస్సులు అడ్డుపెట్టి, సైలెన్సర్లు తొలగించి బలప్రదర్శన చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించాయని ధ్వజమెత్తారు. రౌడీయిజాన్ని ప్రదర్శించడం వైసీపీ రాజకీయ సంస్కృతిగా మారిందని ఎద్దేవా చేశారు.అమరా వతి వేదికగా మీడియాతో మంత్రి సుభాశ్ మాట్లాడారు. పొగాకు రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక అర్హత జగన్‌కు లేదని చెప్పుకొచ్చారు

**28.9 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును కొనుగోలు చేశాం..**

వైసీపీ హయాంలో కేవలం 12.9 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు జరిగిందని మంత్రి సుభాశ్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం 28.9 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును కొనుగోలు చేసి రైతులకు మద్దతుగా నిలిచిందని తెలిపారు. పొగాకు కొనుగోళ్ల ద్వారా రైతులకు సుమారు రూ.270 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని తమ ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల పతనం, యుద్ధ పరిస్థితులు వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉందని చెప్పుకొచ్చారు.

**రూ.100 కోట్ల భారాన్ని మా సర్కార్ భరిస్తోంది..**

కిలోకు రూ.10 ప్రోత్సాహక సాయం అందిస్తూ తమ ప్రభుత్వం సుమారు రూ.100 కోట్ల భారాన్ని భరిస్తోందని మంత్రి సుభాశ్ తెలిపారు. రైతులకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు అందించే అంశంపై కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు. తమ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతుంటే, జగన్ మాత్రం బలప్రదర్శనలు, రాజకీయ ఆరోపణలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల కంటే రాజకీయ ప్రచారానికే గొడ్డలి పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సుభాశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్కూటర్‌పై లక్ష పెండింగ్ చలాన్లు

### చెకింగ్‌లో గుర్తించి ట్రాఫిక్ పోలీసులు షాక్



**చండీగఢ్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఒక స్కూటీపై ఏకంగా లక్ష వరకు పెండింగ్ చలాన్లు ఉన్నాయి. తనిఖీలో గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇది తెలుసుకుని షాక్ అయ్యారు. ఒక వ్యక్తి నుంచి ఆ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. (1 ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 4న గరుగ్రామ్‌లోని రాజీవ్ చౌక్‌లో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా తప్పుడు మార్గంలో స్కూటీపై వెళ్తున్న ఒక యువకుడిని గమనించి ఆపారు. ఆ రైడర్‌ను ప్రశాంత్‌గా గుర్తించారు. స్కూటర్ పత్రాలు చూపించమని అతడ్ని అడగ్గా వాటిని చూపించలేకపోయాడు. దీంతో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా దాని వివరాలను తనిఖీ చేశారు.కాగా, ఆ స్కూటీపై ఏకంగా లక్ష వరకు పెండింగ్ చలాన్లు ఉండటం చూసి ట్రాఫిక్ పోలీసులు షాక్ అయ్యారు. 2017 నుంచి 2024 వరకు ఏడేళ్లలో పలు ట్రాఫిక్ నిబంధనలు పదేపదే ఉల్లంఘించినట్లు గుర్తించారు. పలుమార్లు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ఇన్సూరెన్స్ లేదా పొల్యూషన్ సర్టిఫికేట్ లేకపోవడం, ట్రాఫిక్‌కు వ్యతిరేక దిశలో నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి సుమారు లక్ష వరకు పెండింగ్ చలాన్లు ఉన్నట్లు తెలుసుకున్నారు. స్కూటర్ ఖరీదుకు రెట్టింపు కంటే లక్ష మేరకు ట్రాఫిక్ జరిమానాలు ఉండటంతోదానినిస్వాధీనంచేసుకున్నారు.మరోవైపు సుమారు రూ. 50,000 విలువైన 2017 మోడల్ స్కూటర్ తన సోదరి పేరు మీద రిజిస్టరైనట్లు ప్రశాంత్ తెలిపాడు.

మేదాంత ఆసుపత్రి సమీపంలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తున్నట్లు చెప్పాడు. అయితే లక్ష వరకు పెండింగ్ జరిమానాలు ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు ఆ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అతడు వెల్లడించాడు.

## నీట్ పరీక్షా విధానంలో కీలక మార్పులు

### సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం




ఈ ఏడాది నీట్ పేపర్ లీకేజీతో ఈ పరీక్ష నిర్వహణపై అనేక విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నీట్-యూజీ పరీక్ష నిర్వహణను కఠినతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం పరీక్ష నిర్వహణా విధానంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఈ విషయాన్ని కేంద్రం తాజాగా సుప్రీంకోర్టుకు తెలిపింది. పరీక్ష నిర్వహణ విషయంలో లోపాల్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పలు పిటిషన్లపై ఆగష్టు 6, గురువారం విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. పరీక్ష నిర్వహించబోయే విధానంపై కేంద్రానికి వివరించింది. దీని ప్రకారం.. ఇకపై నీట్-యూజీ పరీక్షను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తారు. పెన్, పేపర్ బదులు.. సీబీటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో, అలాగే, జేఈఈ పరీక్షలాగా, రెండు దశల్లో పరీక్ష జరుగుతుంది. ఇప్పటికే ఎన్‌టీయే (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఆన్‌లైన్ విధానంలో ఎనిమిది ప్రధాన పరీక్షల్ని నిర్వహిస్తోందని కేంద్రం తెలిపింది. అందువల్ల నీట్ పరీక్షను కూడా ఇలా నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పింది. జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్ తరహాలో రెండు దశల్లో ఈ పరీక్ష నిర్వహించడం వల్ల అభ్యర్థుల సామర్థ్యాన్ని మరింతగా పరీక్షించే వీలుంటుందని, అవకతవకలకు అడ్డుకట్ట వేసి, మరింత భద్రంగా పరీక్ష నిర్వహించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. అయితే, దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఇదే సమయంలో పరీక్ష నిర్వహణపై సంస్కరణల గురించి ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు కూడా కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది.ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలేకని ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ టాస్క్‌ఫోర్స్ సూచనలను పరిగణనలోకి తీసుకుని పరీక్ష నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుంటామని కేంద్రం వివరించింది. ఏ నిర్ణయం తీసుకున్నా.. దాన్ని బలవంతంగా, ఏకపక్షంగా అమలు చేయబోమని కూడా కేంద్రం స్పష్టం చేసింది. ప్రతి విషయాన్ని కూడా ప్రకటించింది.

# యూపీఐ పేమెంట్స్‌పై చార్జెస్

## ఆర్బీఐ గవర్నర్ ఏమన్నారంటే




యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టంచేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, అయితే ఆ భారం నేరుగా సాధారణ వినియోగదారులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు.


ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. 'వ్యవస్థ నిర్వహణకు ఖర్చు తప్పదు. ఆ ఖర్చును ఎవరో ఒకరు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అది సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేం. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలోనే ఆ వ్యయం భరించే అవకాశం కూడా ఉంటుంది' అని మల్హోత్రా వివరించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్' చట్ట సవరణ బిల్లు ద్వారా యూపీఐ, రూపే వంటి డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశానికి చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నోటిఫై చేసిన డిజిటల్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు లేదా చెల్లింపు సేవల సంస్థలు ఎండీఆర్ వసూలు చేయలేవు. ప్రతిపాదిత సవరణ అమల్లోకి వస్తే ఏ చెల్లింపు విధానాలకు ఛార్జీలు ఉండాలి, వేటికి మినహాయింపు ఇవ్వాలి అనే విషయాన్ని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే రోజువారీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టంచేశాయి. రూ. 2,000 కు పైబడిన వ్యాపార చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారని, పాలు, కూరగాయలు, కిరాణా వంటి చిన్న మొత్తాల యూపీఐ చెల్లింపులు యథాతథంగా ఉచితంగానే కొనసాగే అవకాశముందని తెలిపాయి. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండీఆర్ అమల్లో ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో ఆ వ్యయాన్ని వ్యాపారులే భరిస్తున్నారు.

యూపీఐ విషయంలో కూడా తుది విధానం ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

ఆర్‌బీఐ కూడా ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రతిపాదనను ప్రకటించలేదని గవర్నర్ స్పష్టంచేశారు.

## గుజరాత్‌లో చండీపుర వైరస్ కలకలం

### 22 మంది పిల్లలు మృతి



**గాంధీనగర్:** గుజరాత్‌లో చండీపుర వైరస్ కలకలం రేపుతున్నది. ఈ వైరస్ సోకి ఇప్పటి వరకు 22 మంది పిల్లలు మరణించారు. మరో ఏడుగురు పిల్లలు పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌లో ఇప్పటి వరకు నమోదైన 184 అనుమానిత కేసులలో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిందని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రఫుల్ పన్సేరియా తెలిపారు. మరో 11 నమూనాల పరీక్షా ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని చెప్పారు. వైరస్ నిర్ధారణ అయిన ఏడుగురు పిల్లలు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని వివరించారు. గాంధీనగర్, సబర్కాంత-హిమ్మత్‌నగర్, పటాన్, రాజ్‌కోట్, భావ్‌నగర్ ఆసుపత్రులలో చేరిన పిల్లలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆరుగురు పిల్లలు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని వెల్లడించారుకాగా, చండీపుర వైరస్ సోకినట్లు నిర్ధారణ అయిన వారంతా 15 ఏళ్ల లోపు వయస్సున్న పిల్లలేనని మంత్రి ప్రఫుల్ పన్సేరియా తెలిపారు. ఈ ఇన్ఫెక్షన్లు కేవలం ఒక గ్రామం లేదా జిల్లాకే పరిమితం కాలేదని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్‌లోని వివిధ ప్రాంతాల నుంచి కేసులు నమోదవుతుండటంతో ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమైనట్లు చెప్పారు. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి, ఆరోగ్య శాఖ బృందాలు నిఘాను ముమ్మరం చేశాయని, పెద్ద ఎత్తున పురుగుమందులను పిచికారీ చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, వదంతులను పట్టించుకోవద్దని అన్నారు. పిల్లల్లో లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రులకు తీసుకెళ్లాలని సూచించారు.మరోవైపు చండీపుర ఎన్సెఫలైటిస్ అనేది ఒక అరుదైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా ఇసుక ఈగల ద్వారా వ్యాపిస్తుంది. మెదడు వాపునకు కారణమవుతుంది. ఈ వైరస్‌ను మొట్టమొదట 1965లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లా చండీపుర గ్రామంలో గుర్తించారు. ఇది ప్రధానంగా 15 ఏళ్ల లోపు పిల్లలపై ప్రభావం చూపుతుంది. సకాలంలో చికిత్స అందించకపోతే వేగంగా ముదిరిపోతుంది.

అధిక జ్వరం, వాంతులు, మూర్ఛ లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బహుళ అవయవ వైఫల్యంతో సహా తీవ్రమైన అనారోగ్య సమస్యలను నివారించడానికి సత్వర చికిత్స చాలా కీలకం. చండీపుర వైరస్‌కు ప్రస్తుతం నిర్దిష్టమైన టీకా గానీ, యాంటీవైరల్ చికిత్స గానీ అందుబాటులో లేదు.

## క్షమాపణలు చెప్పిన మెటా సీఈవో జుకర్‌బర్గ్

### డీప్‌ఫేక్ చైల్డ్ పోర్న్ నిర్వహణా లోపాలపై క్షమాపణ



మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పారు. తన ప్లాట్‌ఫాంలపై చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (సీఎస్ఏఎం), డీప్‌ఫేక్ కంటెంట్, నిర్వహణ లోపాలు అన్నింటికీ కలిపి జుకర్‌బర్గ్ బుధవారం కేంద్రానికి క్షమాపణలు చెప్పినట్లు సమాచారం. మెటా ప్లాట్‌ఫాంలలో లోపాలపై ఆ సంస్థకు కేంద్రం నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఇదే సమయంలో సోషల్ మీడియాలో ప్రధాని వీడియో తొలగింపుపై కూడా కేంద్రం మెటాపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మూడు రోజుల్లోగా మెటా సీఈవో జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పాలని కేంద్రం డిమాండ్ చేసింది. జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పాలని, లేకుంటే చట్టబద్ధమైన రక్షణ కల్పించే క్లాజ్ (సేఫ్ హార్బర్ (ప్రొటెక్షన్) కోల్పోతారని పార్లమెంట్ స్థాయీ సంఘం సూచించింది. దీనిపై చర్చించేందుకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో బుధవారం మెటా ప్రతినిధులు భేటీ అయ్యారు. ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. మెటా తరఫున సంస్థ చీఫ్ గ్లోబల్ అఫైర్స్ ఆఫీసర్ జోయెల్ కాప్లన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధాని వీడియో తొలగింపుపై మెటా ప్రతినిధులు వివరణ ఇచ్చారు.అభ్యంతరకర కంటెంట్‌ను ఎలా అనుమతించారంటూ కేంద్రం ప్రశ్నించింది. దీనిపై వివరణ కోరింది. 45 నిమిషాలపాటు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం. సంస్థ తరఫున జరిగిన పొరపాట్లను ఆయన అంగీకరించారు. నిర్వహణా లోపాలపై విచారం వ్యక్తం చేసిన జుకర్‌బర్గ్.. మోదీతోపాటు, అన్నింటికీ క్షమాపణలు కోరారు.

## మేం భారత్‌కు దూరమవ్వాలని అనుకోవట్లేదు

### హసీనా ప్రెస్‌మీట్ వేళ బంగ్లాదేశ్ కామెంట్



**భారత్:** భారత్ లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా త్వరలోనే స్వదేశానికి తిరిగెళ్లే యోచనలో ఉన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు సూచనప్రాయంగా వెల్లడించిన ఆమె.. తాజాగా మీడియా ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఢిల్లీలో పత్రికా విలేకరులను ఉద్దేశించి బుధవారం ఆమె ప్రసంగించనున్నారు. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం స్పందించింది. పొరుగు దేశం భారత్‌తో ఉన్న స్నేహపూర్వక సంబంధాలు చెడిపోవాలని తాము కోరుకోవట్లేదని బంగ్లా విదేశాంగశాఖ సహాయ మంత్రి షామా ఒబేద్ అన్నారు. ఈ విషయాన్ని భారత్ అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. పొరుగుదేశం నుంచి హసీనా సహా ఇతర అవామీ లీగ్ నాయకులు రాజకీయ ప్రకటనలు చేయడంపై తమ ఆందోళనలను ఇప్పటికే పలుమార్లు భారత్‌కు తెలియజేశామని షామా వెల్లడించారు. హసీనా మీడియా సమావేశంతో తమకు ఎలాంటి సంబంధం లేదని భారత్ స్పష్టంచేసిన విషయాన్ని ప్రస్తావించారు.మరోవైపు హసీనా ప్రసంగాలు, ప్రకటనలు, ఇంటర్వ్యూలు, ఆడియో/వీడియో సందేశాలను ప్రచురించడం /ప్రసారం చేయడాన్ని నిషేధిస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తమ దేశంలోని మీడియా సంస్థలను హెచ్చరించింది. బంగ్లాలో విద్యార్థుల తిరుగుబాటు ఫలితంగా అధికారాన్ని కోల్పోయి భారత్‌కు పారిపోయి వచ్చిన అనంతరం హసీనా విలేకరులను ఉద్దేశించి మాట్లాడటం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో ఆమె వర్చువల్ పద్ధతిలో పాల్గొంటారు.ఇందులో ఆమె బంగ్లాదేశ్‌కు ఎప్పుడు వెళ్తారనే విషయంతోపాటు భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ ఇతర అవామీ లీగ్ నేతలు పాల్గొనే అవకాశం ఉంది. అయితే ఈ సమావేశంతో తమకెలాంటి సంబంధం లేదని భారత విదేశాంగశాఖ స్పష్టంచేసింది. దీనిని ఒక ప్రైవేటు మీడియా సంస్థ ఏర్పాటు చేస్తోందని వెల్లడించింది.

## హర్మూజ్‌ను తెరుస్తారా తీవ్ర దాడులను

### ఎదుర్కొంటారా ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్



**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్ ను హెచ్చరించారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది.దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది.

ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## పేలుళ్లతో దద్దరిల్లిన దుబాయ్ 20 నిమిషాల్లో 7 దాడులు

**దుబాయ్:** దుబాయ్ వరుస పేలుళ్లతో దద్దరిల్లింది. బుధవారం వేకువఝామున 20 నిమిషాల్లో 7 పేలుళ్లు సంభవించాయి. దుబాయ్‌లోని జెబెల్ అలి ఇండస్ట్రియల్ జోన్ పరిధిలో ఈ పేలుళ్లు జరిగినట్లు ఎమిరాటి అధికార వర్గాలు తెలిపాయి. ఈ పేలుళ్లు, దాడులకు పాల్పడింది ఎవరు అనే విషయాన్ని మాత్రం దుబాయ్ అధికారులు వెల్లడించలేదు. పేలుళ్లు జరిగిన ప్రాంతంలో భారీగా మంటలు, పొగ వ్యాపించాయి. పోర్టు సమీపంలో చమురు నిల్వ, రవాణా చేసే ఒక వేర్‌హౌజ్ వద్ద భారీగా మంటలు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. యెమెన్ జరిపిన మిస్సైల్ దాడుల వల్ల ఈ పేలుళ్లు జరిగాయని ఇరాకీ మీడియా వెల్లడించింది.దీనిపై కూడా ఎమిరాటి అధికారులు స్పందించలేదు. ఈ పేలుళ్లకు సంబంధించిన దృశ్యాల్ని స్థానికులు వీడియో తీస్తుండగా అధికారులు అడ్డుకున్నారు. ఈ పేలుళ్ల కారణంగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే ప్రపంచంలోనే భారీ పోర్టు కూడా ఉంది. ఈ ఘటనలో జరిగిన ప్రాణ నష్టం, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను కూడా అధికారులు తెలపలేదు. మరోవైపు యెమెన్ రాజధాని సనాలో కూడా పేలుళ్లు జరిగాయి. యెమెన్ భూభాగంలోకి వైమానిక దాడులు లేదా మిస్సైల్స్‌తో జరిపిన దాడుల వల్లే ఈ పేలుళ్లు జరిగాయని యెమెన్ అధికారులు అంటున్నారు. కుదిరితే నౌకల రవాణాకు ఎలాంటి ఆటంకం ఉండదు.

మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక



# ఆరోగ్యంగా ఉండాలంటే ఆయుర్వేద ప్రకారం ఎవరు ఎలాంటి ఆహారం తీసుకోవాలి

ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం మంచి ఆహారం తీసుకోవడం మాత్రమే కాదు, ఆ ఆహారం శరీరంలో సరిగ్గా జీర్ణమై పోషకాలుగా మారడం కూడా అంతే ముఖ్యమని ఆయుర్వేదం చెబుతోంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ వైద్య విధానం ప్రకారం ప్రతి వ్యక్తి శరీర తత్వం భిన్నంగా ఉంటుంది. అందువల్ల అందరికీ ఒకే రకమైన ఆహారం సరిపోదని, వ్యక్తిగత శరీర స్వభావానికి అనుగుణంగా ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తోంది. ఆయుర్వేదం ప్రకారం మంచి ఆరోగ్యానికి మూలం బలమైన జీర్ణవ్యవస్థ. ఆహారం సక్రమంగా జీర్ణమై శరీరానికి అవసరమైన శక్తిని అందించినప్పుడు జీవక్రియలు సమతుల్యంగా పనిచేస్తాయి. వ్యక్తి శారీరక అవసరాలకు అనుగుణంగా తీసుకునే ఆహారం ఔషధంలా పనిచేసి జీవక్రియలను సమతుల్యం చేయడంతోపాటు శరీరానికి ఉత్సాహాన్ని, చైతన్యాన్ని అందిస్తుందని ఆయుర్వేదం పేర్కొంటోంది.



**మూడు ప్రధాన దోషాలు..**

మనిషి ప్రకృతిలో భాగమేనని భావించే ఆయుర్వేదం శరీరాన్ని మూడు ప్రధాన దోషాల ఆధారంగా వివరిస్తుంది. అవే వాత, పిత్త, కఫ. ఈ మూడు శక్తులు ప్రతి వ్యక్తిలో వేర్వేరు నిష్పత్తుల్లో ఉంటాయని, వాటి ఆధారంగానే ఆహార అవసరాలు కూడా మారుతాయని చెబుఓంది. అందుకే ఒకరికి అనుకూలమైన ఆహారం మరొకరికి తప్పనిసరిగా సరిపోవాల్సిన అవసరం లేదని వివరిస్తోంది. వాత దోషం అధికంగా ఉన్నవారికి ఉడికించిన ధాన్యాలు, వెన్న, పాల పదార్థాలు, గింజలు, ఉడికించిన కూరగాయలు అనుకూలంగా ఉంటాయి. అయితే పచ్చి సలాడ్లు, ఎక్కువ పండ్లు, బీన్స్ వంటి ఆహారాలను పరిమితంగా తీసుకోవడం మంచిది. పిత్త దోషం ఎక్కువగా ఉన్నవారికి పచ్చి సలాడ్లు, ఉడికించిన ధాన్యాలు, పాలు, విత్తనాలు అనుకూలమైన ఆహారాలు కాగా ఎక్కువ కారం, వేడి పదార్థాలు, పులుపు ఎక్కువగా ఉన్న ఆహారాలు, డీప్ ఫ్రై చేసిన వంటకాలు, పెరుగు, వెనిగర్ వంటి పులియబెట్టిన పదార్థాలను తగ్గించాలి.

**కఫ దోషం ఉంటే..**

కఫ దోషం అధికంగా ఉన్నవారు సలాడ్లు, ఉడికించిన కూరగాయలు, మసాలా ఆహారం, క్వినోవా, మిల్లెట్స్, మొక్కజొన్న పిండి, బక్‌వీట్ వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది. పాల పదార్థాలు, మాంసాహారం, చీజ్, గింజలు, గోధుమలు, బియ్యం వంటి ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి. ఆయుర్వేదం సూచించే సాధారణ ఆహార నియమాల్లో తాజా ఆహారానికి మొదటి ప్రాధాన్యం ఉంటుంది. సీజన్‌కు అనుగుణంగా స్థానికంగా పండిన తాజా ఆహారాల్లోనే అధిక పోషకాలు లభిస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే సహజమైన సంపూర్ణ ధాన్యాలు, సంపూర్ణ పండ్లు, కాలానుగుణ కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం మంచిది.

**సేంద్రీయ ఆహారాలు మంచివి..**

సాధ్యమైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని ఎంచుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చు. ప్రతి భోజనంలో ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి. తీపి, పులుపు, ఉప్పు, చేదు, కారం, వగరు అనే ఆరు రుచులు సమతుల్యంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందడమే కాకుండా భోజనం చేసిన తర్వాత సంతృప్తి కలుగుతుంది. మధ్య మధ్యలో చిరుతిళ్లు తినే అలవాటు, అతిగా తినడం తగ్గే అవకాశం ఉంటుంది. పండ్లు, కూరగాయలకు రోజువారీ ఆహారంలో ప్రత్యేక స్థానం ఇవ్వాలి.

నీలం, ఊదా, ఎరుపు, ఆకుపచ్చ, నారింజ రంగుల పండ్లు, కూరగాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా శరీరాన్ని సహజంగా శుభ్రపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఆయుర్వేదం తెలియజేస్తోంది.

# ఆనియన్ ఎగ్ రింగ్స్



**కావలసిన పదార్థాలు**

గుడ్లు: రెండు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: రెండు, టమాట: ఒకటి (చిన్నది), కారం: అర టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా, శనగపిండి: ఒక టీస్పూన్, మిరియాల పొడి: పావు టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: కొద్దిగా

**తయారీ విధానం**

ఉల్లిగడ్డను అడ్డంగా కోసి గుండ్రని రింగులను పక్కన పెట్టి మిగతా ముక్కలను సన్నగా తంగాలి. ఒక గిన్నెలో గుడ్లలోని సొన వేసి, అందులో ఉల్లి తరుగు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, టమాట ముక్కలు, కొత్తిమీర తురుము, శనగపిండి, కారం, మిరియాలపొడి, ఉప్పు, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి వేడయ్యాక ఉల్లి రింగులను ఉంచి వాటి మధ్యలో ఇందాక కలుపుకొన్న గుడ్ల మిశ్రమాన్ని వేయాలి. సన్నని మంటపై రెండువైపులా కాల్చుకుంటే నోరూరించే ఎగ్ రింగ్స్ సిద్ధం.

## అసలు రోజుకు మనం ఎంత ఉప్పును తీసుకోవాలి
## ఉప్పు వాడకం ఎక్కువైతే ఏమవుతుంది

ఉప్పు మన రోజువారీ ఆహారంలో విడదీయరాని భాగం. వంటకానికి సరైన రుచిని తీసుకురావడంలో ఉప్పు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఉప్పును అధికంగా తీసుకుంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సాధారణ ఉప్పులో ఉండే సోడియం శరీరానికి అవసరమెనప్పటికీ, మోతాదుకు మించి తీసుకుంటే రక్తపోటు, గుండె జబ్బులు వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది. అందుకే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలి అది శరీరంలో ఎలాం టి పాత్ర పోషిస్తుంది అధికంగా తీసుకుంటే కలిగే నష్టాలేంటో తెలుసుకోవడం అవసరం. ఉప్పులోని సోడియం శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. రక్తంలో కరిగి రక్తపోటును సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో నీటి సమతుల్యతను కాపాడటంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. సోడియం ఒక ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌గా పనిచేసి కణాల పనితీరు, శరీరంలోని ద్రవాల సమతుల్యత, నరాలు, కండరాలు సక్రమంగా పనిచేయడానికి అవసరమవుతుంది.



**ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం..**

అయితే సోడియంను అవసరానికి మించి తీసుకుంటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు కనిపిస్తాయి. అధిక ఉప్పు తీసుకోవడం వల్ల మెదడు మందగించినట్లు అనిపించడం, డీహైడ్రేషన్, శరీరంలో నీరు అవడం, కిడ్నీ రాళ్లు, జీర్ణాశయంలో పుండ్లు, రక్తపోటు, పొట్ట ఉబ్బరం, రక్తనాళాలు దెబ్బతినడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పోషకాహార నిపుణుల సూచనల ప్రకారం రోజుకు సుమారు 2400 మిల్లీగ్రాముల సోడియం తీసుకోవడం సరిపోతుంది. సాధారణంగా రోజుకు ఐదు గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదని సూచిస్తున్నారు. శరీరంలో సోడియం లోపం ఉంటే వైద్యుల సలహా మేర కు అదనంగా తీసుకోవాల్సి ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటే కండరాల నొప్పు లు లేదా తిమ్మిర్లు, వాంతులు, తల తిరగడం, వికారం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది.

# బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారు ఈ ఆహారాలను తీసుకోవడం మరిచిపోకండి

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు సాధారణంగా అల్పాహారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే మధ్యాహ్న భోజనం కూడా అంతే ముఖ్యమైంది. సరైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనంలో చేర్చడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగి, అధికంగా తినే అలవాటు తగ్గుతుంది. దీంతో బరువు నియంత్రణ మరింత సులభతరమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గే లక్ష్యంతో ఉన్నవారు మధ్యాహ్న భోజనంలో తృణధాన్యాలను చేర్చుకోవడం మంచిదని సూచిస్తున్నారు. గోధుమ రొట్టెలు, హోల్ వీట్ శాండ్‌విచ్‌లు లేదా ఓట్స్‌తో చేసిన వంటకాలు తీసుకోవచ్చు. ఇవి ఎక్కువసేపు ఆకలి అవకుండా ఉంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచి రోజులో మిగిలిన సమయానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అయితే ఉదయం అల్పాహారంలో ఇప్పటికే తగిన మోతాదులో తృణధాన్యాలను తీసుకున్నట్లయితే మధ్యాహ్నం వాటి పరిమాణాన్ని తగ్గించుకోవచ్చు.



**వీటిని తీసుకోవాలి..**

కూరగాయలు కూడా బరువు తగ్గే ఆహారంలో తప్పనిసరిగా ఉండాల్సినవే. ముఖ్యంగా బ్రోకోలీ, కాలీఫ్లవర్, పాలకూర వంటి కూరగాయలు పోషకాలతో సమృద్ధిగా ఉండటంతో పాటు తక్కువ క్యాలరీలు కలిగి ఉంటాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మరింత ప్రయోజనకరమని సూచిస్తున్నారు. అలాగే టమాటా, దోసకాయ వంటి కూరగాయలతో సలాడ్ తయారు చేసుకోవచ్చు. అయితే సలాడ్‌లో మయోనైస్ వంటి అధిక కొవ్వు పదార్ధాలు కలిగిన డ్రెస్సింగ్‌లను ఉపయోగించకుండా ఉండటం మంచిది. మధ్యాహ్న భోజనంలో లీన్ ప్రోటీన్లు తప్పని సరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. చికెన్, ట్యూనా, టర్కీ వంటి మాంసాహార పదార్థాలు లేదా శాకాహారులు బీన్స్, టోఫు, పప్పుధాన్యాలను తీసుకోవచ్చు. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి, సాయంత్రం చేసే వ్యాయామాలకు అవసరమైన శక్తిని అందించడంలో సహాయపడతాయి.

**ప్రోబయోటిక్స్ కూడా ముఖ్యమే..**

ప్రోబయోటిక్స్ ఉన్న ఆహారాలను కూడా మధ్యాహ్న భోజనంలో చేర్చుకోవడం మంచిదని సూచిస్తున్నారు. పెరుగు లేదా యోగర్ట్ వంటి ఆహారాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. తరచూ గ్యాస్, అజీర్ణం లేదా జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారు భోజనంతోపాటు ఒక గిన్నె రైతా తీసుకోవచ్చు. ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, ఆరోగ్యకరమైన పేగులు బరువు తగ్గే ప్రక్రియకు తోడ్పడతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

# నేలపై కూర్చుని భోజనం ఎందుకు చేయాలి అలా చేస్తే కలిగే లాభాలేంటి

భారతీయ సంప్రదాయంలో నేలపై కూర్చొని భోజనం చేయడం ఒక సాధారణ అలవాటు. అయితే ఆధునిక జీవనశైలిలో టేబుల్, కుర్చీలపై కూర్చొని భోజనం చేయడం ఎక్కువైంది. దీంతో నేలపై కూర్చొని తినే పద్ధతి పాతకాలపు ఆచారంగా చాలామంది భావిస్తున్నారు. కానీ ఆయుర్వేదం ప్రకారం నేలపై కూర్చొని భోజనం చేయడం కేవలం సంప్రదాయం మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అనేక విధాలుగా మేలు చేసే అలవాటు అని పేర్కొంటోంది. ఆయుర్వేదంలో సూచించే విధంగా నేలపై పద్మాసనం లేదా సుఖాసనం మాదిరిగా కాళ్లు మడిచి కూర్చొని భోజనం చేయడం జీర్ణక్రియకు అనుకూలంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకునేందుకు సిద్ధమవుతుందని అంటున్నారు. భోజనం చేసే సమయంలో ముందుకు వంగి ఆహారం తీసుకుని మళ్లీ నిటారుగా కూర్చోవడం వల్ల పొత్తికడుపు కండరాలు చురుకుగా పనిచేసి జీర్ణక్రియకు తోడ్పడతాయని ఆయుర్వేదం వివరిస్తోంది.




**బరువు నియంత్రణకు..**

నేలపై కూర్చొని భోజనం చేయడం బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఎక్కువగా తినడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కడుపు నిండిన సంకేతాలను సరిగ్గా గుర్తించకపోవడమే. నేలపై కూర్చొని తినడం వల్ల శరీరం ఆ సంకేతాలను మెరుగ్గా గుర్తించే అవకాశం ఉండి, అవసరానికి మించి తినే అలవాటు తగ్గుతుంది. ఈ అలవాటు శరీరానికి బలం, వశ్యతను కూడా పెంచుతుంది. నేలపై కూర్చోవడం వల్ల మోకాళ్లు, తుంటి భాగం, వెన్నెముక, ఛాతీ, చీలమండల కండరాలు సాగి మరింత సులభంగా కదిలేలా మారుతాయి. అలాగే ఎక్కువసేపు కుర్చీలో కూర్చోవడం వల్ల వచ్చే వెన్నునొప్పి, తుంటి భాగంలో బిగుతు వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని చెబుతారు.

**జీవితకాలం పెరుగుతుంది..**

కాళ్లు మడిచి కూర్చున్న స్థితి నుంచి ఎలాంటి ఆధారం లేకుండా సులభంగా లేవగలిగేవారు ఎక్కువ కాలం జీవించే అవకాశాలు ఉంటాయని ఒక పరిశోధనలో తేలింది. ఈ సామర్థ్యం శరీర బలం, సమతుల్యత, వశ్యతకు సూచికగా ఉంటుంది. నేలపై కూర్చోవడం వల్ల మోకాళ్లు, తుంటి కీళ్లు చురుకుగా పనిచేస్తాయి. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తుంటి, కాళ్లు, పెల్విస్ భాగం బాగా సాగడంతోపాటు కోర్ కండరాలు, చీలమండలు కూడా బలపడతాయి. కీళ్లను తరచూ కదిలించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడి, నడవడం లేదా కూర్చోవడంలో ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది. జీర్ణక్రియ సక్రమంగా జరగాలంటే జీర్ణవ్యవస్థకు సరైన రక్తప్రసరణ అవసరం. నేలపై కూర్చొని భోజనం చేయడం ద్వారా రక్తప్రసరణ జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉంటుంది. కుర్చీలో కూర్చొని భోజనం చేయడంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. నేలపై కూర్చొని ప్రశాంతంగా భోజనం చేయడం శరీరానికే కాకుండా మనసుకు కూడా ప్రశాంతతను కలిగిస్తుంది. ప్రశాంతమైన మనసు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల ఈ అలవాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఒకేసారి మేలు చేసే సంప్రదాయ పద్ధతిగా మారింది.

## హాలుని గాథా సప్తశతి ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ



నిర్మలానందుణ్ని వెంటబెట్టుకొని మాధవుడు నాగావళి నది వైపు వెళుతూ, ఆ నదిలో కలుస్తున్న చిన్న సెలయేటి ఒడ్డున నడుస్తున్నాడు. అతని దృష్టి ఆ సెలయేటిలో కొట్టుకొని పోతున్న ఒక పొడుగాటి కట్టె మీద పడింది. "నిర్మలానందా అటు చూడు అంటూ దాన్ని చూయించినాడు మాధవుడు. ఆచార్యులు చూపిన దృశ్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు నిర్మలానంద. "మన శ్రమణకుల జీవితాలు కూడా ఇట్లాగే తయారైనాయి నాయనా అన్నాడు మాధవుడు. నిర్మలానందునికి విషయం సరిగ్గా అర్థం కాలేదని గ్రహించి, ఇట్లా వివరించినాడు...పొడుగు

కట్టె చూడు పోలేక కడదాక
నడుమ నడుమ వాగు వడిని నిలుచు
అట్లె మనసు గమ్య మందుకొనక ఆగునపుడు కాల్తు రెవరొ అందుకొనియు

(అదిగో చూడు వేగంగా వెళుతున్న చిన్న వాగులోని ఆ పొడుగాటి కట్టె నడుమ నడుమ ఆగిపోతున్నది.

అది చూసినవాడు ఎవడో దాన్ని పట్టుకొని కాల్చేస్తారు. మన మనసు కూడా గమ్యస్థానం చేరుకోలేక మధ్యమధ్య ఆగిపోతుంటే ఎవరో ఒకరు దాని ఉనికిని కోల్పోయేటట్లు చేసారు. సరైన క్రమశిక్షణ, నియంత్రణ లేక మనసు చిన్న సెలయేటిలో ముందుకు సాగలేని పొడుగాటి కర్రలాగా అవాంతరాల మధ్యన ఇరుక్కొని పోతుంది. అట్లా ఆగిపోతూ, ఆగిపోతూ బలహీన పడిపోయి ఎవరి ప్రభావానికో, ఏ ప్రలోభానికో లొంగిపోయి గమ్యం చేరుకోకుండానే తనను తానుకోల్పోతుంది" అన్నాడు.

# ఫిట్‌నెస్ ఐకాన్‌గా విరాట్ కోహ్లీ

## మార్పు వెనుక అసలు స్టోరీ ఇదే

టీమిండియా స్టార్ ప్లేయర్, కింగ్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మైదానంలో చాలా చురుకుదనం ఉంటూ, కఠినమైన శిక్షణతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి కోహ్లీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. అయితే ఫిట్‌నెస్ కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చే కోహ్లీ కూడా.. ఒకప్పుడు ఇతర కుర్రాళ్లలాగే చోలే భటూరే, బ్రెడ్ పకోడా, పన్నీర్ ఖుర్చన్, కాస్సాటా ఐస్‌క్రీమ్ వంటి ఆహార పదార్థాలను ఓ రేంజ్ లో తినేవాడు. అలాంటి ఆహార ప్రియుడైన కోహ్లీలో ఈ మార్పు ఎలా వచ్చింది దీని వెనుక మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తో జరిగిన ఓ సమావేశానికి కారణమైంది. మరి.. ఆ ఇంట్రెస్టింగ్ స్టోరీ ఏమిటో ఇప్పుడు చూద్దాం..2022లో కోహ్లీ తన 100వ టెస్ట్ మ్యాచ్ ఆడిన సందర్భంగా



బీసీసీఐ ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేసిం ది. అందులో సచిన్ మాట్లాడుతూ.. 2011లో భారత్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో కాన్‌బెర్రాలో ఉన్న ఒక థాయ్ రెస్టారెంట్‌కు వెళ్లడం కోహ్లీకి ఎంతో ఇష్టమని సచిన్ తెలిపారు. అయితే, ఒకరోజు రాత్రి భారీగా భోజనం చేసిన తర్వాత కోహ్లీ, సచిన్‌తో కలిసి కాసేపు నడకకు వెళ్లాడు. ఆ సమయంలో విరాట్‌లో ఊహించని మార్పు వచ్చింది.'అన్న.. చాలా అయింది. ఇక నుంచి పూర్తిగా ఫిట్‌నెస్‌పైనే దృష్టి పెట్టాలి. నా లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల నాకు వచ్చేసింది' అని కోహ్లీ తనతో అన్నట్లు సచిన్ వెల్లడించారు. ఆనాడు కోహ్లీలో వచ్చిన ఆ చిన్న ఆలోచనే అతడి జీవన శైలిని పూర్తిగా మార్చేసిందట. అనారోగ్యకరమైన అలవాట్లకు స్వస్తి చెప్పి, కఠినమైన డైట్, క్రమశిక్షణతో కూడిన దినచర్యనుఆదర్శంగా నిలిచాడు.

### వన్డే ప్రపంచకప్-2027 క్వాలిఫైయర్

## షెడ్యూల్ ఖరారు పూర్తి వివరాలివే




2027 వన్డే ప్రపంచకప్ క్వాలిఫైయర్ టోర్నమెంట్ తేదీలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఖరారు చేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికగా వచ్చే ఏడాది అక్టోబర్‌లో మెగా టోర్నీ జరగనుంది. దీని కోసం జరిగే ఈ అర్హత మ్యాచ్‌లు వచ్చే ఏడాది ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే, ఈ క్వాలిఫైయర్ మ్యాచ్‌లకు వేదికలను మాత్రం ఐసీసీ ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఈ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌లో మొత్తం 10 జట్లు తలపడనున్నాయి. ఇందులో విజేతగా నిలిచిన జట్టు నేరుగా ప్రపంచకప్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది. అలాగే రెండు, మూడు, నాల్గవ స్థానాల్లో నిలిచిన జట్లు ప్రపంచకప్ తొలి దశలో భాగంగా 'సూపర్ సిరీస్' మ్యాచ్‌ల్లో పోటీపడతాయి. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అట్టడుగున నిలిచిన రెండు పూర్తి స్థాయి సభ్య దేశాలు (ఫుల్ మెంబర్స్) క్వాలిఫైయర్‌లో పోటీపడే 10 జట్లు ఉంటాయి. సీడబ్ల్యూసీ లీగ్-2 నుంచి టాప్-4 జట్లు అర్హత సాధిస్తాయి. మిగతా నాలుగు స్థానాల కోసం 'ప్రపంచకప్ క్వాలిఫైయర్ ప్లేఆఫ్' నిర్వహిస్తారు. సీడబ్ల్యూసీ లీగ్-2లో చివరి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు, ఛాలెంజ్ లీగ్ నుంచి వచ్చే నాలుగు జట్లు ఈ ప్లేఆఫ్‌లో తలపడతాయి. వీటిలో టాప్-4గా నిలిచిన జట్లు ప్రధాన క్వాలిఫైయర్‌కు చేరుకుంటాయి. కాగా, 14 జట్లతో జరగనున్న ఈ వన్డే ప్రపంచకప్ కోసం క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# సీనియర్ ఆటగాళ్లను గౌరవించాలి

## గంభీర్‌కు పరోక్షంగా సందేశం ఇచ్చిన రహానే

ఇటీవలే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్య రహానే.. తాను ఆడే రోజుల్లో మాటలతో పెద్దగా రచ్చ చేయలేదు. కానీ, క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత తొలిసారిగా టెస్ట్ క్రికెట్‌లో భారత్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించాడు. టెస్టు క్రికెట్ జట్టులో యువ ఆటగాళ్ల కంటే సీనియర్ ప్లేయర్లు ఎక్కువ మంది ఉంటే మంచిదని రహానే అభిప్రాయపడ్డాడు.

ఓ పాడ్‌కాస్ట్‌లో రహానే మాట్లాడుతూ.. ' టెస్టు ఫార్మాట్‌లో భారత్‌కు పూర్వ వైభవం రావాలంటే.. ప్రస్తుతం ఉన్న సీనియర్ ఆటగాళ్లను జట్టులోనే కొనసాగించాలి. సీనియర్లు ఒకేసారి ఆటకు దూరమవు తుండటం టీమిండియాకు సమస్యగా మారింది. గత రెండేళ్లుగా నేను టెస్టు క్రికెట్ ఆడకపోవడంతో ఇంట్లోనే




కూర్చొని మ్యాచ్‌లు వీక్షించా. టీమిండియా స్వదేశంలో కూడా మ్యాచ్‌లు ఓడిపోవడం చూశా. టెస్టు క్రికెట్ ఆడాలంటే పట్టుదల, నిబద్ధత ఉండాలి. ఈ రెండిటిని భారత్ ప్లేయర్లు పెంపొందించుకుని పోటీ తత్వంతో కూడిన ఆటను ప్రదర్శించాలి' అని రహానే పేర్కొన్నాడు.గత రెండేళ్లలో భారత టెస్టు జట్టులోకి కొత్త ఆటగాళ్లు వచ్చారు. వారి విషయం పక్కన పెడితే.. టెస్టు జట్టులో 7-8 మంది సీనియర్లు, ఇద్దరు లేదా ముగ్గురు యువ ఆటగాళ్లు ఉంటే మంచిదని నా అభిప్రాయం. కానీ, ప్రస్తుత జట్టును చూస్తే.. అలా లేదు.. కొత్త వాళ్లతో నిండిపోతోంది. దాదాపు సీనియర్ ప్లేయర్లంతా రిటైర్ అయ్యారు. ఇప్పటికైనా జట్టులో ఉన్న మిగిలిన సీనియర్ ఆటగాళ్లను గౌరవించడం, వారిని కాపాడుకోవడం చాలా అవసరం' అని రహానే పరోక్షంగా హెడ్‌కోచ్ గంభీర్‌కు సందేశం ఇచ్చాడు.గతేడాది రవిచంద్రన్ అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఛతేశ్వర్ పుజారా వంటి సీనియర్ ఆటగాళ్లు వివిధ ఫార్మట్లలో క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా రహానే కూడా రిటైర్‌మెంట్ ప్రకటించడంతో జట్టులో సీనియర్ల సంఖ్య తగ్గిపోయింది. ప్రస్తుతం భారత జట్టులో రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా మాత్రమే 50ఆడారు.

### బోర్డర్-గావస్కర్ ట్రోఫీ భారత్‌ను ఓడించేందుకు

## ఆస్ట్రేలియా ప్రత్యేక ప్రణాళికలు

బోర్డర్-గావస్కర్ ట్రోఫీని కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఆస్ట్రేలియా జట్టు ఇప్పటి నుంచే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వచ్చే ఏడాది జరగనున్న ఈ ఐదు టెస్టుల సిరీస్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఆసీస్ జట్టు భారత పర్యటనకు రావడానికి ఐదు నెలల ముందే సన్నాహాలు ప్రారంభించింది. ఈసారి సంప్రదాయ ప్రాక్టీస్ మ్యాచ్‌లకు బదులుగా భారత పరిస్థితులను ప్రతిబింబించే వేదికలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించాలని ఆసీస్ నిర్ణయించింది. ఈ సందర్భంగా బ్లూ ప్రింట్‌ను సిద్ధం చేసినట్లు ఆసీస్ ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వెల్లడించారు.'ఈసారి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడే ఆలోచన లేదు. తొలి టెస్టు జరిగే పరిస్థితులకు దగ్గరగా ఉండే వాతావరణంలో శిక్షణ పొందడంపైనే మా దృష్టి ఉంది. అందుకు అనువైన వేదికను ఖరారు చేసే పనిలో ఉన్నాం. గతంలో యూఏఈ, బెంగళూరులోనూ శిక్షణ శిబిరాలు నిర్వహించిన అనుభవం మాకుంది. ఈసారి కూడా అలాంటి అవకాశాలనే పరిశీలిస్తున్నాం' అని వెల్లడించారు. 2027 జనవరి 21 నుంచి ప్రారంభమయ్యే ఐదు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాగ్‌పూర్‌లో ఆరంభమై, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్ వేదికలుగా కొనసాగనుంది.భారత్‌కు తగ్గ జట్టే ఎంపికశిక్షణతో పాటు జట్టు ఎంపికలోనూ ఆస్ట్రేలియా ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేయనుంది. న్యూజిలాండ్‌తో చేశారు.

# ప్రీతి జింటాతో డేటింగ్ రూమర్స్

## ఎట్టకేలకు నోరు విప్పిన బ్రెట్ లీ

ఆస్ట్రేలియా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ, తన వ్యక్తిగత జీవితంపై కొన్నేళ్లుగా వస్తున్న వదంతులపై ఎట్టకేలకు స్పందించాడు. బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటాతో డేటింగ్‌లో ఉన్నట్లు వచ్చిన పుకార్లపై అతడు స్పష్టతని చ్చాడు.

ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008)లో బ్రెట్ లీ పంజాబ్ జట్టు తరఫున ఆడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రీతి జింటా, బ్రెట్ లీ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ అనేక వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. అయితే దీనిపై ఏళ్లపాటు మౌనంగా ఉన్న బ్రెట్ లీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పష్టతనిచ్చాడు.'నేను ఏ రోజు కూడా ఏ బాలీవుడ్ నటితోనూ డేటింగ్ చేయలేదు. ప్రీతి జింటాతో నాకు ఎలాంటి రొమాంటిక్ సంబంధం లేదు. మేమిద్దరం అప్పట్లోనూ, ఇప్పటికీ మంచి స్నేహితులమే. ఆమె ఆనాడు మా పంజాబ్ జట్టుకు ఓనర్‌గా వ్యవహరించారు. ప్రీతి జింటా ఎంతో తెలివైన వ్యక్తి.. ఆమెపై నాకు ఎంతో గౌరవం ఉంది. మా ఇద్దరి మధ్య స్నేహబంధం తప్పా.. ఏ ఇతర బంధం లేదు' అని బ్రెట్ లీ స్పష్టం చేశాడు. ఈ రకమైన




వదంతులు తనను ఎప్పుడూ ఇబ్బంది పెటలేదని, నిజం ఏమిటో తనకు తెలుసునని అతడు తేల్చి చెప్పాడు.కాగా, ఈ రూమర్లపై 2010లోనే ప్రీతి జింటా స్పందిస్తూ.. ఏటా బ్రెట్ లీతో తనకు సంబంధాలు కలిపి వార్తలు రాయడం పాతబడిపోయిందని, తమ మధ్య కేవలం స్నేహం మాత్రమే ఉందని కుండబద్దలు కొట్టింది. ఇక బ్రెట్ లీ వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. ఆయన 2006లో ఎలిజబెత్ కెంప్‌ను వివాహం చేసుకున్నాడు. మన స్పర్థల కారణంగా 2009లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2014లో లానా అండర్సన్‌ను రెండో వివాహం చేసుకున్నాడు.ప్రీతి జింటా విషయానికొస్తే.. ఆమె అమెరికాకు చెందిన జెన్ గుడెనఫ్ ను ఫిబ్రవరి 29, 2016న వివాహం చేసుకుంది. ఈ దంపతులకు 2021లో సరోగసి ద్వారా కవల పిల్లలు జన్మించారు.

ప్రీతి జింటా గత కొన్నేళ్ళ నుంచి బాలీవుడ్‌లో అంత చురుకుగా లేరు. అయితే ప్రస్తుతం సన్నీ డియోల్ ప్రధాన పాత్ర లో నటిస్తున్న 'బత్వారా 1947' సినిమా షూటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ మూవీ ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది.

# సౌతాఫ్రికా టీ20 లీగ్ కీరన్

## పొలార్డ్‌ను పక్కన పెట్టిన ఎంఐ

దక్షిణాఫ్రికా వేదికగా అత్యంత వైభవంగా జరిగే 'ఎస్ఏ20' (సౌత20) లీగ్ ఐదో సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. టోర్నమెంట్‌లో భాగంగా ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్లు, ప్రీ-అక్షన్ సైనింగ్స్ ప్రక్రియను పూర్తి చేశాయి. ఐదో సీజన్ ప్రారంభానికి ముందే ఫ్రాంఛైజీలు తమ జట్టులో పలు మార్పులు చేర్పులు చేస్తున్నాయి. ఎంఐ కేప్ టౌన్ యాజమాన్యం వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు కీరన్ పొలార్డ్‌ను విడుదల చేసింది. అలానే జోబర్గ్ సూపర్ కింగ్స్ ఫాఫ్ డుప్లెసిస్‌ను రిలీజ్ చేసింది.ఈ సీజన్‌లో మిచెల్ మార్ష్, సామ్ కరన్, జో రూట్, ఫిల్ సాల్ట్, జాసన్ హోల్డర్ వంటి విదేశీ ఆటగాళ్లు ఈసారి లీగ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు.మరోవైపు 'డర్బన్స్ సూపర్ జెయింట్స్', 'పార్ల్ రాయల్స్' జట్లు తమ 19 మంది సభ్యుల పూర్తి జట్లను ఇప్పటికే రిటెన్షన్లు, ప్రీ-ఆక్షన్ సైనింగ్స్ ద్వారా ఖరారు చేశాయి. మిగిలిన ఫ్రాంఛైజీల వద్ద మరో 19 ఖాళీ స్థానాలు మిగిలి ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ 'సన్‌రైజర్స్ ఈస్టర్న్



కేప్' తమ జట్టును మరింత పటిష్ఠం చేసుకునే క్రమంలో ఆస్ట్రేలియా టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను తొలిసారిగా తమ జట్టులోకి సొంతం చేసుకుంది.డర్బన్ సూపర్ జెయింట్స్ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను దక్కించుకుంది. పార్ల్ రాయల్స్ ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ జో రూట ్‌ను వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా, అఫ్ఘానిస్థాన్ ఆల్‌రౌ ండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్‌ను తమ జట్టు లోకి ఆహ్వానించాయి. 'ప్రెటోరియా క్యాపిట ల్స్' ఇంగ్లండ్ వికెట్ కీపర్-బ్యాటర్ ఫిల్ సాల్ట్, ఆస్ట్రేలియా ప్లేయర్ మాథ్యూ షార్ట్‌లను దక్కించుకుని తమ బ్యాటింగ్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేసుకున్నాయి.మరోవైపు, ప్రముఖ మార్పుల్లో భాగంగా ఇంగ్లండ్ ఆల్‌రౌ ండర్ విల్ జాక్స్ ప్రెటోరియా క్యాపిటల్స్ నుంచి 'ఎండీ కేప్ టౌన్' జట్టుకు మారాడు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యాజమాన్యంలోని జట్టులో జాక్స్‌కి ఇది మూడో సీజన్ కానుంది. ఈ మెగా టోర్నీ ఆరంభానికి ముందే ఆటగాళ్ల మార్పిడితో క్రికెట్ అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరాయి.

## ఆర్బీఐ బ్యాంకు ఉద్యోగిగా ఇషాన్ కిషన్ ఫొటోలు వైరల్

భారత స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ క్రికెట్‌కు కాస్త బ్రేక్ ఇచ్చాడు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. స్పోర్ట్స్ కోటాలో ఇషాన్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ)లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా బ్యాంక్‌కు వెళ్లిన ఇషాన్.. సహ ఉద్యోగులతో ఫొటోలు దిగాడు. ఇవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.గంజాయి చాక్లెట్ల విక్రయం.. బిహార్‌కు చెందిన రంజిత్ కుమార్ అరఅనివార్య కారణాల వల్ల జట్టుకు




దూరమైన ఇషాన్.. మళ్లీ దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. నిలకడైన ఆటతీరుతో జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2026లో చివరి నిమిషంలో జట్టులోకి వచ్చి.. ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు ప్రస్తుతం శ్రీలంకతో రెండు టెస్టు సిరీస్‌లు ఆడనుంది. ఈ జట్టులో ఇషాన్ కిషన్ లేడు. టీమిండియా తదుపరి టీ20 సిరీస్ అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో ఆడనుంది. దీనికి ముందు దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్‌ను ఇషాన్ నడిపించనున్నాడు. ఆగస్టు 23 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ కొద్దిపాటి విరామంలో అతడు అసిస్టెంట్ మేనేజర్ హోదాలో అవుతున్నాయి.

## షాకింగ్ కామన్వెల్త్ గేమ్స్ తర్వాత ఏడుగురు అథ్లెట్ల అదృశ్యం

కామన్వెల్త్ గేమ్స్ 2026 ముగిసిన అనంతరం ఏడుగురు అథ్లెట్లు అదృశ్యమైన ఘటన సంచలనం రేపింది. గ్లాస్గోలో పోటీలు ముగిసిన తర్వాత తమ జట్లతో కలిసి స్వదేశాలకు తిరిగి వెళ్లకుండా కొందరు కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. తొలుత పాకిస్థాన్‌కు చెందిన బాక్సర్ మిస్ అయ్యాడని సమాచారం వచ్చింది. ఆ తర్వాత మరో ఆరుగురు ప్లేయర్లు కూడా అదృశ్యమయ్యారని తెలిసింది. దీనిపై స్కాట్లాండ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ వ్యవహారంలో యూకే హోం ఆఫీస్‌తో కలిసి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఉగాండా మీడియా కథనాల ప్రకారం.. ఆ దేశానికి చెందిన ఆరుగురు బాక్సర్లలో నలుగురు స్వదేశానికి వెళ్లాల్సిన విమానం ఎక్కలేదు. వారిని నుహు బట్టే, ఏంజెల్ కటుషాబే, ఇబ్రహీం కెమిస్, ఎమిలీ నకలేమాగా గుర్తించారు. వారిలో ఒకరు స్కాట్లాండ్‌లో ఆశ్రయం కోరారని, అక్కడే మెరుగైన శిక్షణతో బాక్సింగ్ కెరీర్ కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు స్థానిక మీడియాకు తెలిపినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ విషయంపై ఉగాండా జట్టు అధికారులు స్పందించేందుకు నిరాకరించారు.మరోవైపు పాకిస్థాన్ బాక్సర్ ఖుద్రతుల్లా కూడా జట్టు హోటల్ నుంచి అదృశ్య మైనట్లు సమాచారం. స్వదేశానికి బయల్దేరే ముందు అతడు గదిలో లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అతడి పాస్‌పోర్ట్ జట్టు మేనేజర్ వద్దే ఉన్నప్పటికీ ఖుద్రతుల్లా కనిపించకుండా పోయాడని పాకిస్థాన్ ఒలింపిక్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. ఇలాంటి ఘటనలు కామన్వెల్త్ గేమ్స్‌లో కొత్తేమీ కాదు. సులేమాన్ బలోచ్, నజీరుల్లా ఖాన్ అదృశ్యమయ్యారు.

## అనకాపల్లి సెట్‌కు వెళ్లేటప్పుడు ఫుల్లుగా
# బిర్యానీ తినేవాడిని త్రినాథరావు నక్కిన




నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా ఫేమ్ యాక్టర్ విక్రమ్ సాహిదేవ్, సంధ్యా వశిష్ట హీరోహీరోయిన్లుగా తెరకెక్కుతున్న మూవీ 'అనకాపల్లి' ఖగేష్ తమ్మినేని డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ఆగస్టు 7న సినిమా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ మూవీలో డైరెక్టర్ త్రినాథరావు నక్కిన కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. త్రినాధరావు నక్కిన ఈ మూవీ కథ, స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నాడు. అనకాపల్లి గురించి పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు.

ఇప్పుడున్న జెన్‌జీ తరానికి ఎమోషన్స్ తెలియడం లేదు. మళ్లీ ఫ్యామిలీ ఎమోషన్స్‌ను అందరికీ తెలియజేయాలని ఈ సినిమాను తీశామన్నాడు త్రినాథరావు నక్కిన. ప్రస్తుత తరాన్ని ఫ్యామిలీ డ్రామాకు కనెక్ట్ చేస్తూ మెసేజ్ ఇవ్వాలనుకున్నా. నేను ఓ డైరెక్టర్‌ను అవడంతో ఈ చిత్రానికి ఎక్కడెక్కడ ఏం అవసర పడిందో అక్కడ బడ్జెట్ పెంచుకుంటూ వెళ్లా. ఓటీటీ డీల్‌కు సంబంధించి అమెజాన్ ప్రైం వాళ్లతో చర్చలు జరుపుతున్నాం. అనకాపల్లి సినిమాను మొత్తం అనకాపల్లిలోనే చిత్రీకరించాం. లొకేషన్స్ రియల్‌గా ఉండాలని మా సొంతూరులో షూట్ చేశాం. ఓ టౌన్‌లో జరిగే సాగే లవ్ స్టోరీ.. ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. సినిమా కథకు టైటిల్ సరిగ్గా సూట్ అవుతుంది. సొంతూరుపై ఉన్న మమకారంతోనే ఈ టైటిల్ పెట్టానని చెప్పుకొచ్చాడు. ప్రతీ డైరెక్టర్‌లోనూ ఒక యాక్టర్ ఉంటాడు. నాకు పొట్ట ఉన్నా ఇంకా పొట్ట కావాలని మా డైరక్టర్ అనేవాడు. అందుకే ప్రతీ రోజు సెట్స్‌కు వెళ్లేటప్పుడు ఫుల్లుగా బిర్యానీ తినేవాడినన్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. త్రినాథరావు నక్కిన, ఇంద్రజ కనిపించబోతున్నారు. శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందినీ రాయ్, సంగీ త ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ మూవీని నక్కిన నరేటివ్స్, భవ్య శ్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై త్రినాథరావు నక్కిన, నాయు డు కాంద్రేగుల సంయుక్తంగా నిర్మిసుండగా.. డావ్‌జాండ్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## రామాయణను ఆదిపురుష్‌తో పోల్చవద్దు
# మనోజ్ ముంతాషిర్




ఆదిపురుష్ సినిమాకు డైలాగులు రాసిన మనోజ్ ముంతాషిర్ నితేష్ తివారీ రామాయణను ఆదిపురుష్‌తో పోల్చవద్దని సూచించారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆదిపురుష్, రామాయణ గురించి ఈ విధంగా స్పందించారు. ఆదిపురుష్ రిలీజ్ కాకముందే బాలీవుడ్‌లో ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. రామాయణం ఆధారంగా ఓమ్ రౌత్ దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమాలో ప్రభాస్, కృతి సనన్ నటించారు. ఈ సినిమా 2023లో రిలీజ్ అయ్యింది. సినిమా చూసినవారు విజువల్ ఎఫెక్ట్స్ బాగా లేదని, డైలాగ్స్ అంతగా ఆకట్టుకోలేదని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు డైలాగులు రాసిన మనోజ్‌ను అప్పట్లో తీవ్రంగా విమర్శించారుఆదిపురుష్ ఒక విఫలప్రయత్నమని అంగీకరిస్తూ మనోజ్ ముంతాషిర్ నితేష్ తివారీ రూపొందిస్తున్న రామాయణ సక్సెస్ కావాలని టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ఆసక్తితో తీసిన ఆదిపురుష్ ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయామని అంగీకరించడంలో సిగ్గుపడటం లేదు. కానీ ఆ సినిమా సంగీతం మాత్రం ప్రేక్షకులకు అమితంగా నచ్చడం చాలా గర్వంగా ఉందని మనోజ్ అన్నారు. రామాయణ సంగీతం కూడా అంతకంటే గొప్పగా ఉంటుందని ఆశిస్తున్నానని కోరుకున్నారు. అదేవిధంగా యష్ చాలా మంచి నటుడు అని కొనియాడారు. సాక్‌నిల్క్ నివేదిక ప్రకారం రూ. 500 కోట్లతో నిర్మించిన ఆదిపురుష్ భారతీయ చిత్రాల్లో అత్యంత ఖరీదైన చిత్రంగా నిలిచింది. కానీ ఈ సినిమా ఆ వ్యయాన్ని రాబట్టుకోలేకపోయింది. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 393 కోట్లు వసూలు చేసిందని నివేదిక తెలిపింది.

సుమారు నాలుగు వేల కోట్ల రూపాయలతో నితేష్ తివారీ రూపొందిస్తున్న 'రామాయణ' ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం, వచ్చే ఏడాది దీపావళికి రెండో భాగం విడుదల కానున్నది. దీనిలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, రాముడి తండ్రి దశరథుడి పాత్రలో అరుణ్ గోవిల్, సాయి పల్లవి సీతాదేవిగా, రవి దూబే లక్ష్మణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తున్నారు. అరుణ్ గోవిల్ 90లో దూరదర్శన్‌లో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న రామా యణ సీరియల్‌లో రాముడిగా నటించారు. మొదట ఈ దశరథుడి పాత్ర కోసం అజింక్యా డియోను అనుకున్నారు. అనుకోకుండా అరుణ్ గోవిల్‌ను తీసుకున్నారు.

## ఆరు రోజుల్లోనే రూ 10,925 కోట్లు
## బాక్సాఫీస్ వద్ద స్పైడర్ మ్యాన్ సరికొత్త రికార్డులు



మార్వెల్ బ్లాక్‌బస్టర్ 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం కేవలం ఆరు రోజుల్లోనే రూ. 10,925 కోట్ల భారీ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. కేవలం ఐదు రోజుల్లోనే బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' తర్వాత, అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న రెండవ చిత్రంగా ఈ సినిమా రికార్డులకెక్కింది. ఇక భారతలోనూ ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం ఆరు రోజుల్లోనే రూ. 362.61 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించగా, నెట్ వసూళ్లు రూ. 303.25 కోట్లకు చేరాయి. ఓవర్సీస్ మార్కెట్ల నుంచి రూ. 6,650 కోట్లను రాబట్టిన ఈ సినిమా, మొత్తం లక్షకు పైగా షోలతో ఈ ఘనత సాధించింది.

భారతీయ మార్కెట్లో వీకెండ్ ముగిసినప్పటికీ ఈ సినిమా కలెక్షన్ల జోరు అస్సలు తగ్గలేదు. తొలి వారాంతంలో భారీ వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం, వర్కింగ్ డేస్‌లోనూ అద్భుతమైన హోల్డ్‌ను నిలబెట్టుకుంది. సోమవారం రూ. 23.80 కోట్లు రాబట్టగా, మంగళవారం కేవలం 9.7 శాతం స్వల్ప తగ్గుదలతో రూ. 21.50 కోట్ల నెట్ కలెక్షన్లను సాధించింది. హాలీవుడ్ చిత్రానికి వర్కింగ్ డేస్‌లో ఈ స్థాయి వసూళ్లు రావడం విశేషం. ముఖ్యంగా హిందీ డబ్బింగ్ వెర్షన్ ఊహించని విధంగా భారీ వసూళ్లను సాధిస్తోంది. మంగళవారం నాటి కలెక్షన్లలో ఇంగ్లీష్ వెర్షన్ రూ. 11.50 కోట్లు రాబట్టగా, హిందీ వెర్షన్ రూ. 8 కోట్లు, తమిళ వెర్షన్ రూ. 1.20 కోట్లు, తెలుగు వెర్షన్ రూ. 75 లక్షలు, కన్నడ-మలయాళ వెర్షన్లు కలిపి రూ. 5 లక్షలు వసూలు చేశాయి. హిందీలో ఏకంగా 82 శాతం ఆక్యుపెన్సీ నమోదు కావడంతో మాస్ ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఉన్న క్రేజ్ స్పష్టంగా కనిపిస్తోంది.

# విజయ్ చివరి సినిమాకు ఊహించని షాక్ బాక్సాఫీస్
## వద్ద డిజాస్టర్ డిస్ట్రిబ్యూటర్లకు కోట్లలో నష్టాలు



తమిళ స్టార్ హీరో, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం జన నాయకన్ విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి.రాజకీయాల్లో విజయవంతమైన విజయ్‌కు ఇది సినీ కెరీర్‌లో వీడ్కోలు చిత్రం కావడంతో అభిమానులు ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆ అంచనాలను అందుకోవడంలో సినిమా పూర్తిగా విఫలమైందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోవడంతో డిస్ట్రిబ్యూటర్లకు భారీ నష్టాలు మిగిల్చినట్లు సమాచారం.జన నాయకన్' చిత్రం తెలుగులో బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ భగవంత్ కేసరి అధికారిక రీమేక్‌గా రూపొందింది. అయితే ఒరిజినల్ చిత్రంలోని బలమైన భావోద్వేగాలు, తండ్రి--కూతురు అనుబంధం, కథలోని ఎమోషనల్ ఎలిమెంట్స్‌ను తమిళ వెర్షన్‌లో దర్శకుడు హెచ్. వినోద్ అదే స్థాయిలో చూపించలేకపోయారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొదటి భాగం వరకు కథ ఆసక్తికరంగా సాగినప్పటికీ, రెండో భాగంలో చేసిన మార్పులు కథనాన్ని బలహీనపరిచాయని సినీ అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయపడుతున్నారు. విడుదలైన తొలి రోజే సినిమాకు మిశ్రమ స్పందన రావడంతో బాక్సాఫీస్‌పై ప్రభావం పడినట్లు ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.టేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.203 కోట్ల థియేట్రికల్ బిజినెస్‌తో విడుదలైన 'జన నాయకన్' తన పూర్తి థియేట్రికల్ రన్‌లో సుమారు రూ.135 కోట్ల గ్రాస్ మాత్రమే వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ చిత్రాన్ని విడుదల చేసిన డిస్ట్రిబ్యూటర్లు సుమారు 25 నుంచి 30 శాతం వరకు నష్టాలు చవిచూసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో 'జన నాయకన్'కు ఆశించిన స్థాయిలో ఆదరణ లభించలేదని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే 'భగవంత్ కేసరి'ని చూసిన తెలుగు ప్రేక్షకులు, అదే కథను తమిళంలో రీమేక్ చేసి డబ్ చేసి విడుదల చేయడంతో పెద్దగా ఆసక్తి చూపలేదని విశ్లేషిస్తున్నారు.తాజా సమాచారం ప్రచారం ప్రకారం, తెలు గు థియేట్రికల్ హక్కులు రూ.14 కోట్లకు అమ్ముడవగా, బాక్సాఫీస్ వద్ద సినిమా సుమారు రూ.6 కోట్ల వసూళ్లకే పరిమితమైందని సమాచారం. సినిమాలకు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వెళ్లిన విజయ్‌కు 'జన నాయకన్' చివరి చిత్రంకి ఆశించిన ఫలితం రాకపోవడంతో కోలీవుడ్‌లో ఈ సినిమా ఫలితం చర్చనీయాంశంగా మారింది.

# బేబీ జోడీ మళ్లీ వస్తోంది ఆనంద్
## దేవరకొండ వైష్ణవి చైతన్య ఎపిక్ రిలీజ్ డేట్ ఫిక్స్




'బేబీ' సినిమాతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జోడీ మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తాజా చిత్రం 'ఎపిక్' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్న నేపథ్యంలో మేకర్స్ విడుదల చేసిన ఈ అప్డేట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. తాజాగా చిత్రబృందం ప్రకటించిన వివరాల ప్రకారం, 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.రిలీజ్ డేట్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేయగా, అభిమానుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. 'ఫస్ట్ సెమిస్టర్' అనే ట్యాగ్‌తో పోస్టర్‌ను విడుదల చేయడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ కాన్సెప్ట్ వెనుక కథ ఏమిటన్న దానిపై కూడా చర్చ మొదలైంది. ఈ చిత్రానికి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. యువతను ఆకట్టుకునే కథ, భావోద్వేగాలతో పాటు వినోదానికి ప్రాధాన్యం ఇస్తూ సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కార్యక్రమాలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగు సినీ పరిశ్రమలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. వారి బ్యానర్ల నుంచి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. యువ సంగీత దర్శకుడు అజీమ్ మొహమ్మద్ సంగీతాన్ని అందిస్తున్నారు. కథకు తగ్గట్టుగా సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ను ప్రత్యేకంగా రూపొందిస్తున్నట్లు సమా చారం. 2023లో విడుదలైన 'బేబీ' చిత్రం ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కెరీర్‌లో భారీ మలుపు తీసుకొచ్చింది. వీరిద్దరి కెమి స్ట్రీకి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిం చింది. ఇప్పుడు అదే జోడీ మరోసారి కలిసి నటిస్తుండటంతో 'ఎపిక్'పై సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాలో కూడా వీరిద్దరి మధ్య భావోద్వేగభరితమైన కథ, కొత్త తరహా పాత్రలు ఉండనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 11 విడుదల తేదీ ప్రకటించడంతో 'ఎపిక్'పై సినీ అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'బేబీ' తర్వాత మరోసారి ఆనంద్ దేవరకొండ -- వైష్ణవి చైతన్య జోడీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకటుకుంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# శోభిత ధూళిపాళ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్
## కమ్యూనిజమే గెలుస్తుంది అన్న కామెంట్లపై ట్రోల్స్



అక్కినేని కుటుంబ కోడలు, ప్రముఖ నటి శోభిత ధూళిపాళ మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారారు. అయితే ఈసారి కారణం ఆమె కొత్త సినిమా కాదు.. గతంలో రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలు. కొన్ని సంవత్సరాల క్రితం ఓ ఇంటర్వ్యూలో శోభిత వ్యక్తం చేసిన కామెంట్స్‌కి సంబంధించిన వీడియో ప్రస్తుతం మళ్లీ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ధూళిపాళ తన రాజకీయ ఆలోచనల గురించి మాట్లాడుతూ... నాకు వామపక్ష భావజాలం ఎక్కువ. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కమ్యూనిజమే గెలుస్తుంది అని వ్యాఖ్యానించారుఆ సమయంలో ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు పెద్దగా చర్చకు రాకపోయినా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ వీడియో మళ్లీ వైరల్ కావడంతో మరోసారి చర్చ మొదలైంది. వీడియో వైరల్ కావడంతో కొంతమంది నెటిజన్లు శోభిత వ్యాఖ్యలను విమర్శిస్తున్నారు. గ్లామర్ రంగంలో విజయవంతమైన కెరీర్‌తో పాటు లగ్జరీ జీవితాన్ని గడుపుతూ కమ్యూనిజం గురించి మాట్లాడటం విరుద్ధంగా ఉందంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు అయితే, కమ్యూనిస్టు భావజాలంపై నమ్మకం ఉంటే ఆ సిద్ధాంతాలకు అనుగుణంగా జీవించాలని, కేవలం వ్యాఖ్యలు చేయడం సరిపోదంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.మరోవైపు శోభితకు మద్దతుగా కూడా పలువురు స్పందిస్తున్నారు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, పాత ఇంటర్వ్యూను ఇప్పుడు బయటకు తీసి విమర్శించడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. శోభిత ఎలాంటి భయం లేకుండా తన అభిప్రాయాన్ని వెల్లడించారని, దానిని వ్యక్తిగత దూషణలకు కారణంగా మార్చకూడదని కూడా కొందరు సోషల్ మీడియా వినియోగదారులు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రస్తుతం ఈ అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నప్పటికీ, శోభిత ధూళిపాల ఇప్ప టివరకు ఈ ట్రోలింగ్‌పై స్పందించలేదు. వివాదంపై స్పందిస్తారా లేదా మౌనం పాటిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

## యుద్ధ వీరుడిగా సందీప్ కిషన్ భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం రెండు పార్టులుగా విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, ఇప్పుడు పీరియాడిక్ యాక్షన్ జానర్‌లోకి అడుగుపెడుతున్నారు. తాజాగా 'కరికాల' అనే భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవలి కాలంలో పీరియాడిక్ కథలు, రాజుల చరిత్ర, యుద్ధ నేపథ్యంతో రూపొందుతున్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అదే తరహాలో ఇప్పుడు సందీప్ కిషన్ కూడా ఓ భారీ పీరియాడిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.శంబాల' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ శక్తివంతమైన యోధుడి పాత్రలో కనిపిస్తున్నారు. చేతిలో కత్తి పట్టుకుని గుర్రంపై యుద్ధానికి దూసుకెళ్తున్న ఆయన లుక్ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో ఆయన పక్కనే ఓ సింహం కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుద్ధభూమి వాతావరణం, భారీ విజువల్స్, పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాకుండా చారిత్రక నేపథ్యంతో కూడిన ఎమోషనల్ సాగా కూడా కావచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ప్రాజెక్ట్‌ను రెండు భాగాలుగా తెరకెక్కించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విడుదల తేదీలను కూడా అధికారికంగా వెల్లడించారు. 'కరికాల -- చాప్టర్ 1' : 2027 జూలై 2, 'కరికాల -- చాప్టర్ 2' : 2027 అక్టోబర్ 28 అంటే కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే రెండు భాగాలను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేయడం విశేషంగా మారింది. ఇప్పటివరకు సందీప్ కిషన్ ఎక్కువగా యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల్లో కనిపించారు. అయితే 'కరికాల' తో తొలిసారి భారీ పీరియాడిక్ యాక్షన్ కథలో నటిస్తున్నారు.స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి.

**Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060** TGTEL/25/A4111